నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 12 డిసెంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 51

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం ద్వాదశ రా.8.15 వరకు, అశ్వణి ఉ.8.15, వర్జ్యం సా.5.13 నుంచి 6.42 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.00 నుంచి 10.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు

## అప్పటి వరకు అరెస్టు వద్దు



- విచారణకు హాజరు కావాలని మోహన్ బాబుకు పోలీసుల నోటీసులు
- స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు
- 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చిన హైకోర్టు
- 2 గంటలకోసారి మోహన్ బాబు ఇంటి వద్ద చూసి రావాలని పోలీసులకు ఆదేశం

3 లో

## గూగుల్‌తో ఏపీ సర్కార్ ఎంవోయు



- చంద్రబాబు, నారా లోకేష్ సమక్షంలో సంతకాలు
- గూగుల్ విశాఖకు రావడం గేమ్ ఛేంజర్ అన్న సిఎం
- పెద్ద ప్రాజెక్ట్ తెచ్చిన చంద్రబాబును అభినందించిన పవన్

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృూవిష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

2 లో

## శంషాబాద్ విమానాశ్రయంలో చంద్రబాబు కృషి



3 లో

- గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని వెల్లడి
- చంద్రబాబు దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందని వ్యాఖ్య
- విమానాశ్రయం అంటే రవాణా సౌకర్యమే కాదు ఉపాధి మార్గం కూడా అన్న కేంద్రమంత్రి

## పకడ్బందీగా
# ఇందిరమ్మ ఇళ్లు

- ఐదు వందల మందికి ఒక సర్వేయర్
- 31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి
- సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ
- 14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం
- 15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు
- కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు.



3 లో

## పెత్తందార్లం కాదు
# ప్రజాసేవకులం

- పీపుల్ ఫస్ట్ మన విధానం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం
- మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం
- గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్
- 13న స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్ విడుదల
- రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో సీఎం బాబు



2 లో

రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, పీపుల్ ఫస్ట్ అనేది మన విధానమని, హెల్తీ-వెల్తీ-హ్యాపీ మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

### ఏపీలో వాట్సాప్ ద్వారా ప్రజలకు సేవలు

డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ కుమార్

2 లో

### జగన్ ఆర్థిక స్కాంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి

- వైఎస్ బిడ్డగా అవకాశం ఇస్తే అడ్డగోలుగా దోచేశారు
- బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు

2 లో

### నూతన విధానానికి టీటీడీ శ్రీకారం

టీటీడీ ఛైర్మన్ టీటీడీ ఉద్యోగులకు నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు. నేమ్ బ్యాడ్జ్ ద్వారా భక్తులపై దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులను గుర్తించవచ్చని భావిస్తున్నారు.

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 70 రోజుల్లో 50 శాతం
# లక్ష్యం పూర్తి

- 90 రోజుల స్పెషల్ డ్రైవ్ వివరాలు
- సత్ఫలితాలిస్తున్న సీవరేజ్ స్పెషల్ డ్రైవ్
- పైపులైన్లు, మ్యాన్ హెూళ్లు శుభ్రం ఫిర్యాదులు తగ్గుముఖం
- 70 రోజుల్లో 1602 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్
- 1.22 లక్షల మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ పనులు

ఒక క్రమపద్ధతిలో, నిరంతర పకడ్బందీ పర్యవేక్షణతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు.



3 లో

## యూపీఎస్సీ మెయిన్స్‌లో తెలంగాణ విద్యార్థుల సత్తా



3 లో

### అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది.

## వరంగల్ అభివృద్ధిపై
# ప్రత్యేక దృష్టి


- ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి
- నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి
- వరంగల్ నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన రెవెన్యూ,
- హౌసింగ్, మంత్రి వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



3 లో

వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## అంతా ఇంతే!




జెండాను రక్షించమనా ?
దేశాన్ని రక్షించమనా ?

## మహా మంత్రివర్గ
# విస్తరణ షురూ



6 లో

- ఢిల్లీ చేరిన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్
- అధిష్టాన పెద్దలకు మంత్రివర్గ కూర్పుతో కూడిన జాబితా సమర్పణ
- 14వ తేదీన మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశం
- ఏక్‌నాథ్ షిండే వర్గానికి రెవెన్యూ మంత్రిత్వ శాఖ ఇచ్చే ఆస్కారం

## రాష్ట్రాన్ని ఆర్థికంగా
# బలోపేతం చేద్దాం

- సీఎం చంద్రబాబు సూచనలు, సలహాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేద్దాం
- మొదటిసారి సీఎం అయినప్పుడు ఎంత తపనతో పని చేశారో ఇప్పుడు కూడా అదే విధంగా పని చేస్తున్నారు
- ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్



2 లో

## ఏపీలో పదో తరగతి పరీక్షల
# షెడ్యూల్ విడుదల

షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



2 లో

## పర్యాటక శాఖ
# నూతన పాలసీ

- పెరగనున్న ఉపాధి అవకాశాలు
- పెట్టుబడిదారులకు ప్రోత్సాహాలు, మినహాయింపులు
- అమలులోకి రానున్న పిపిపి విధానం

2 లో

## మోడీ మిత్రుల కోసమా?
# బ్యాంకులు ఉన్నది



6 లో

- ప్రైవేట్ ఫైనాన్షియర్లుగా మార్చేసారంటూ కేంద్రంపై రాహుల్ ధ్వజం
- అపరిమిత నిధుల వనరుగా ఉపయోగించడం ఇకనైనా ఆపండని డిమాండ్

అదానీ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలన్న డిమాండ్‌తో గత కొద్ది రోజులుగా విపక్షాలు ఆందోళనలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ కేంద్రంపై మరోసారి విమర్శలు గుప్పించారు.


## ఈ రాష్ట్రానికి వారసత్వంగా అప్పులు, భూకబ్జాలు, డ్రగ్స్ మాఫియాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా విజన్ ఆంధ్రా – 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రెవిన్యూ శాఖ అనగాని సత్య ప్రసాద్ తలిపారు. పేదవాడికి మెరుగైన జీవనం కల్పించాలని తపన పడే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఆంధ్రాకు మంత్రి నారా లోకేష్ ఒక బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. ఈ రాష్ట్రానికి వారసత్వంగా అప్పులు, భూకబ్జాలు, డ్రగ్స్ మాఫియా వచ్చాయని, కాని అందరికీ వారసత్వంగా వచ్చే భూమిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాంటి భూమి కబ్జాకు గురైంది అంటే ఆ బాధ వర్ణనాతీతం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో భూకబ్జాలు జరిగాయని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, భూ మాఫియాను ఉపయోగపడేలా ల్యాండ్ టైటిల్డ్ యాక్ట్ రద్దు చేశామన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ కు పాల్పడితే పదేళ్ల జైలు శిక్ష వంటి కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో పేదవాడికి తన భూమిపై హక్కులు కల్పించేలా చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 9.26 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ పేరుతో చేశారు.. అందులో 4.21 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి అంటే 45 శాతం భూములు కబ్జా చేశారని తేలింది. వీరందరికీ నూతన చట్టంతో గుణపాఠం చెప్పబోతున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల పేరుతో మరో స్కాం చేశారు.. ప్లాట్లను తీసుకున్నవారు అమ్ముకోవచ్చని చెప్పారు. అలా చేసిన వారందరిపై చర్యలు తీసుకుంటాం.45 వేల ఎకరాలను వారి అనుయాయులకే అసైన్డ్ చేశారని వివరించారు. గ్రీవెన్స్ లో రెవెన్యూ శాఖలోనే అత్యధిక ఫిర్యాదులు వచ్చాయని. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 31,324 గ్రీవెన్స్ వస్తే వాటిలో 400 సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించామని, మిగతా వాటిని వెంటనే ఎందుకు పరిష్కరించలేకపోయామనే దానిపై పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం

**● పీపుల్ ఫస్ట్ మన విధానం ● హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం ● మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం ● వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా ● గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్ ● 13న స్వర్ణాంధ్ర - 2047 డాక్యుమెంట్ విడుదల ● పాలనలో మరింత వేగం పెంచుదాం ● రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, డిసెంబర్ 11 : రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, పీపుల్ ఫస్ట్ అనేది మన విధానమని, హెల్తీ–వెల్తీ–హ్యాపీ మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలుగా ఉండాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు.

**మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం :**

ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు–బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, సంక్షేమం–అభివృద్ధి వైపు వడిగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ 4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు.

**కూకటి వేళ్లతో సహా తొలగించండి :**

గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను – నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

**నిరూపించుకునే అవకాశమిస్తున్నాం :**

పాలనలో కూడా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రావాలని, ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజకవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివృద్ధి నుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్థత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర్ణత రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు చెప్పారు.

**ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు :**

కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు.

**మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు :**

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

**పింఛన్ల పంపిణీలో మనదే రికార్డు :**

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీపం –2 కింద ఇప్పటికే 40 లక్షల సిలిండర్లు పేద కుటుంబాలకు అందించామని అన్నారు. రాష్ట్రంలో 199 అన్న కేంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. 43 వేల పాఠశాలల్లో కోటి 20 లక్షల మందితో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతమైందని, 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం :**

ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టును తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదే పదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పు రాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్లు కాదన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అవుతుందన్నారు.

**సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు :**

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

**స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో పాలన :**

స్వర్ణాంధ్ర విజన్ 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా, మంత్రులు హాజరయ్యారు.

## టీటీడీ నూతన విధానానికి శ్రీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీటీడీ నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీ ఉద్యోగులకు నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. నేమ్ బ్యాడ్జ్ ద్వారా భక్తులపై దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులను గుర్తించవచ్చని ఛైర్మన్ భావిస్తున్నారు. నేమ్ బ్యాడ్జ్ లో పేరును గుర్తించి దురుసుగా ప్రవర్తించిన ఉద్యోగిపై భక్తులు ఫిర్యాదులు సులభంగా చేయవచ్చని ఈ కార్యక్రమానికి బీఆర్ నాయుడు శ్రీకారం చుడుతున్నారు. భక్తుల కంప్లైంట్ ఆధారంగా ఉద్యోగులపై కఠినచర్యలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఛైర్మన్ ఆదేశాలతో త్వరలోనే టీటీడీ ప్రతి ఉద్యోగికి నేమ్ బ్యాడ్జ్ ఇవ్వనుంది.

### జగన్ ఆర్థిక స్కాంపై అన్ని
## కోణాల్లో దర్యాప్తు చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఆర్థిక స్కాంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. 2019–24 మధ్య ఏపీని అన్ని విధాలా నాశనం చేశారని మండిపడ్డారు. వైఎస్ బిడ్డగా అవకాశం ఇస్తే అడ్డగోలుగా దోచేశారని ఆరోపించారు. ఈసారి రెండు స్థానాలు కూడా జగన్‌కు వచ్చే అవకాశం లేదన్నారు. జగన్ చేసిన అన్ని స్కాంల పైన ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను పెట్టాలని సీఎంను కోరుతున్నామన్నారు. వైసీపీ నాయకులు చాలా మంది దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. కాకినాడ పోర్టును కేవీ రావును బెదిరించి లాక్కున్నారన్నారు. వాటిపై విచారణ చేసి కేవీ రావుకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జగన్ – అదానీ మధ్య జరిగిన ఒప్పందంలో రూ.1750 కోట్లు అవినీతి జరిగిందన్నారు. జగన్ డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయన్నారు. ఈ స్కాంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోపిడీలు చేసి ఎవరికి వారు ఆర్థికంగా దోచుకుంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ములను కొట్టేసిన వారిని శిక్షించాలన్నారు. జగన్ ధన దాహానికి ఇప్పుడు ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. రూ.650 కోట్లకు గంగవరం ప్రాజెక్టును ఎలా అప్పగించారని ప్రశ్నించారు. అదానీ ఏమైనా నీ తల మీద తుపాకీ పెట్టి ఇవ్వమన్నారా అని జగన్‌ను ప్రశ్నించారు. జగన్ హయాంలో అత్యంత దారుణంగా, నిస్సిగ్గుగా దోపిడీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కో విషయం తెలుస్తుంటే మతిపోతోందన్నారు. విశాఖలో అడ్డగోలుగా భూములను భయపెట్టి దోచుకున్నారని విమర్శించారు. ప్రైవేటు ఆస్తులను కూడా బలవంతంగా లాక్కున్నారన్నారు. జగన్ తన ఇంటిని మొత్తం పూర్తిగా మూసి వేశారని.. ఒకసారి వాస్తును కూడా పరిశీలించాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికలలో ఎలాగూ వైసీపీ ఓటమి ఖాయమని.. కనీసం మీరైనా అసెంబ్లీకి వచ్చేలా పని చేసుకోండి అంటూ బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేద్దాం : పయ్యావుల

**● సీఎం చంద్రబాబు సూచనలు, సలహాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేద్దాం ● మొదటిసారి సీఎం అయినప్పుడు ఎంత తపనతో పని చేశారో ఇప్పుడు కూడా అదే విధంగా పని చేస్తున్నారు ● ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ఈ సమావేశంలో చర్చిద్దామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సీఎం చంద్రబాబు సూచనలు, సలహాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేద్దామని, ప్రతి పనిలోనూ మానవత్వం ఉండాలనే విధంగా సీఎం పరిపాలన అందిస్తున్నారన్నారు. చంద్రబాబు పనితీరు అందరికీ మార్గదర్శకమని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వారసత్వంగా వచ్చిన ప్రధాన సమస్య రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు అని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి నెలలో 99 శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే సరిపోయిన పరిస్థితి నెలకొందన్నారు. అంతకు ముందు రెండేళ్లు 107 శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే వెచ్చించిన పరిస్థితి ఉందని, ఒక లక్షా 14 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేశారని, వాస్తవ పరిస్థితులు చూస్తే చాలా బాధనిపిస్తోందన్నారు. రూ.3 కోట్లు ఖర్చు పెడితే సరిపోయేది కానీ అలా కూడా చేయలేదు..దీంతో కేసీ కెనాల్ గత ఐదేళ్లలో నాశనం అయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకవైపు అప్పులు, ఆగిపోయిన ప్రాజెక్టులు కనపడ్డాయన్నారు. మరో వ్యక్తి అయితే నిద్రపోలేని పరిస్థితి.. కానీ సీఎం చంద్రబాబు ప్రజాక్షేమమే ధ్యేయంగా కష్టపడుతున్నారన్నారు. నేను ఈరోజు ఒక ఆర్థిక శాఖ మంత్రిగా ఈ స్థాయికి రావడం వెనుక సీఎం అందించిన ప్రోత్సాహం ఉందన్నారు. మనమంతా ఆయన అడుగుజాడల్లో పని చేద్దాం.. ఆయన హైదరాబాద్ ని ఎలా ట్రాన్స్ ఫార్మ్ చేశారో అనేది గమనించండని కోరారు. ఈ రాష్ట్రాన్ని కూడా మళ్లీ పరుగులు పెట్టిస్తారు.. 10 యూనివర్సిటీల్లో నేర్చుకోలేనిది ఒక చంద్రబాబు వద్ద నేర్చుకోవచ్చునని చెప్పారు. చంద్రబాబు వద్ద పనిచేయడం ఒక గొప్ప అవకాశమని, ప్రతి రూపాయి సంపాదించడానికి ఎంతో కష్టపడుతున్నాం, మిగిలిన శాఖలు కూడా ప్రతి రూపాయి ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి ఖర్చు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఈ ఆరు నెలల్లో మూడు నెలల పాటు తన డిన్నర్ ని సెక్రటరియేట్ లో చేశారని వివరించారు. ఆయన పని చేస్తున్న తీరు చూస్తే, మనలో ఓ నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని పునర్నించడానికి మనవంతు పని చేద్దామని,మన సీఎం టీమ్ గా.. ప్రజల కోసం పనిచేద్దామని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చే పరిస్థితుల్లో మీరున్నారు.. దీన్ని సద్వినియోగం చేసుకుందామని చెప్పారు.

## వాట్సాప్ ద్వారా ప్రజలకు సేవలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్మార్ట్ గవర్నెన్స్ లో భాగంగా వర్చువల్‌గా సేవలందించేందుకు సిద్ధంగా ఉందని డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ దినేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే వాట్సాప్ ద్వారా ప్రజలకు సేవలందించేందుకు మెటాతో ఈ యేడాది అక్టోబర్ 22న ఒప్పందం కుదుర్చుకుందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు ఏ విధంగా సేవలందించగలుగుతాం, మెటాతో ఏఐ ద్వారా ప్రజలకు ఏ స్కిల్లింగ్ ఇవ్వగలుగుతామన్నది చూడాలని ఆయన అన్నారు. దేశంలో ప్రస్తుతం 59 కోట్ల మంది వాట్సాప్ వాడుతున్నారు. రోజూ ఒక్కొక్కరు సగటున 30 సార్లు వాట్సాప్‌ను సెల్ ఫోన్‌లో తెరుస్తున్నారని చెప్పారు. ఎక్కువ మంది, ఎక్కువ సమయం వినియోగిస్తున్న తరుణంలో వాట్సాప్ ద్వారా విరివిగా సేవలందించవచ్చునని చెప్పారు. అత్యవసర సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, మౌలిక వసతలు కల్పించే ప్రాంతంలో స్థానిక ప్రజలకు సమాచారం పంపడం, ఈ క్రాప్ లో నమోదైన రైతులు ఏ సమయంలో ఏ మందులు వాడాలనేదిపై కూడా సమాచారం అందించవచ్చునని చెప్పారు. పంట ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్ కు సంబంధించి సమాచారాన్ని ముందే అందించడం ద్వారా రైతులను అప్రమత్తం చేయొచ్చునని, వాట్సాప్ ద్వారానే సులభంగా పన్ను చెల్లింపులు చేయొచ్చు అని చెప్పారు. వాట్సాప్ ద్వారా దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన సేవలను అందించవచ్చునని వివరించారు. ఫేజ్–1లో 100 నుండి 150 సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాం. ఆదాయ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్, క్యాస్ట్, స్టడీ సర్టిఫికేట్ లను వాట్సాప్ ద్వారా ప్రజలకు చేరవేయవచ్చునని చెప్పారు.

## గూగుల్‌తో ఎంవోయు కుదుర్చుకున్న ప్రభుత్వం

**● చంద్రబాబు, నారా లోకేష్ సమక్షంలో సంతకాలు ● గూగుల్ విశాఖకు రావడం గేమ్ ఛేంజర్ అన్న సిఎం ● పెద్ద ప్రాజెక్ట్ తెచ్చిన చంద్రబాబును అభినందించిన పవన్**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖ్లో గూగుల్ సంస్థ త్న కార్యాల్యం ఏర్పాటు చేసేందుకు ముఖ్మంత్రి నివాసంలో జ్రిగిన ఒక కార్య్క్మంలో చంద్ర్బాబు, నారా లోకేష్ ల స్మంలో ఆ కంపెనీ ప్తినిధులు నేడు వ్రుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.. ఒప్పంద ప్త్లాపై సంత్కాలు చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందన్నారు. వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు. ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడంతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమమైందని చెప్పారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెబుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని కోరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖపట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందలు తెలియజేశారు. రాష్ట్రానికి గూగుల్న్ని తీసుకువచ్చేందుకు మీరు చేసిన ప్రయత్నం అభినందనీయం. ప్రతిసారి మీరు మీ సామర్థ్యాన్ని ప్రూవ్ చేస్తూనే ఉన్నారు అంటూ సీఎంను పవన్ పొగడ్తలతో ముంచెత్తారు. బుధవారం ఉదయం సీఎం చంద్రబాబుతో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు.

### ప్రపంచస్థాయి వసతులతో
## ఏపీ మారిటైమ్ పాలసీ

అమరావతి : 2024–29 ఏపీ మారిటైమ్ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. పోర్టు ఆధారిత అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులకు సేవలందించేలా పాలసీని రూపొందించారు. షిప్ బిల్డింగ్ క్లస్టర్లు, లాజిస్టిక్స్, ఇతర మారిటైమ్ సేవలు అందించేలా నిర్ణయించారు. భారీగా పెట్టుబడులు ఆకర్షించేలా కొత్త విధానాన్ని రూపొందించిన ప్రభుత్వం, సుదీర్ఘ తీరప్రాతం, పోర్టులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి ఉపయోగపడేలా పాలసీని తీర్చిదిద్దారు. 2030 నాటికి దేశ మారిటైమ్ గేట్‌వేగా ఏపీని మార్చేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేసిన ప్రభుత్వం, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించేలా పాలసీని రూపొందించింది. కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం పెరిగేలా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. పోర్టుల పరిధి ప్రాంతాలను పారిశ్రామిక, లాజిస్టిక్ క్లస్టర్లుగా అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కొత్త విధానం రూపొందించిన ప్రభుత్వం, పోర్టుల వద్ద షిప్ బిల్డింగ్, మరమ్మతులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధం చేశారు. అనుబంధ మారిటైమ్ సేవలు కూడా అందించేలా కొత్త విధానం ఉండనుంది. ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండేలా కొత్త మారిటైమ్ పాలసీని రూపొందించారు. 2047 నాటికి దేశంలోని కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ రూపొందించిన ప్రభుత్వం, నౌకల టర్న్ అరౌండ్ సమయాన్ని 15 గంటల కంటే తగ్గించాలని నిర్ణయించారు. 2028 నాటికి 5 వేల మంది పోర్టు వ్యవహారాల నిపుణులను తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మారిటైమ్ పాలసీ అమలు పర్యవేక్షణకు నోడల్ ఏజెన్సీగా ఏపీ మారిటైమ్ బోర్డు ఉండనుంది. ఈ మేరకు ఐఅండ్ఐ శాఖ కార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.


## పర్యాటక శాఖ నూతన పాలసీ

**● పెరగనున్న ఉపాధి అవకాశాలు ● పెట్టుబడిదారులకు ప్రోత్సాహాలు, మినహాయింపులు ● అమలులోకి రానున్న పిపిపి విధానం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటక శాఖ నూతన పాలసీని అందుబాటులోకి తీసుకువచ్చింది. పిపిపి విధానంలో పెట్టుబడిదారులకు ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకురావడానికి అనువుగా విధానాలు ఉన్నాయి. దీని ద్వారా ఏపీలోని వివిధ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి పలు రాయితీలను అందిస్తుంది. అనేక ప్రోత్సాహాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. రాష్ట్రంలో ఏర్పాటు చేసే టూరిస్టు ప్రాజెక్టుల కోసం భూములు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు నూతన టూరిజం పాలసీని ఆ శాఖ కార్యదర్శి వి.వినరుచంద్ విడుదల చేశారు. భూములతో పాటు, భారీగా రాయితీలు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఇవ్వనున్నట్లు ఈ విధానంలో ప్రభుత్వం పేర్కొంది. పర్యాటక, ఆతిధ్యరంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా భూములు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. దానిలో భాగంగా ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూ బ్యాంకులను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి, ప్రత్యేక కేటాయింపులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఈ 46 పేజీల విధానపత్రంలో ప్రభుత్వంలో పేర్కొంది. భూములతో పాటు భూ మార్పిడి చార్జీలు 100 శాతం, స్టాంప్ డ్యూటీ 100శాతం మినహాయింపులు ఉంటుందని తెలిపింది. పరిశ్రమలకు అందించే విద్యుత్ టారిఫ్ ఈ ప్రాజెక్టులకు వర్తిసుందని, ఐదేళ్ల పాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు ఉంటుందని వెల్లడించింది. ఏడేళ్ల పాటు రాష్ట్ర జిఎస్టి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. రాష్ట్రస్థూల విలువ ఆధారిత(జివిఎ) పర్యాటక రంగ వాటాను 4.6 శాతం నుంచి 8 శాతం పెంచడం లక్ష్యమని పేర్కొంది. ఉద్యోగ కల్పన 12 నుంచి 15 శాతానికి పెరుగుతుందని పేర్కొంది.

విశాఖపట్నం, అమరావతి (నాగార్జున కొండ)లను బుద్దిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేయనుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, కాకినాడ, నెల్లూరు, మచిలీపట్నం బీచ్ సర్క్యూట్‌లుగా పేర్కొంది. బీచ్ రిసార్ట్స్, విల్లాలను పిపిపి విధానంలో అభివృద్ధి చేయనుంది. అరకు–లంబసింగి, విశాఖపట్నం, రాజమండ్ర, కోనసీమ,విజయవాడ, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో సి ప్లేన్ ప్రారంభించాలని నిర్ణయించింది.ఫిల్మ్ టూరిజం కోసం షూటింగ్ లోకేషన్లను గుర్తించాలని తెలిపింది. ప్రతి ఏటా నిర్వహించే ఈవెంట్లతో క్యాలెండర్ రూపొందించనుంది. ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో పర్యాటక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి మహిళలు, పిల్లల కోసం మహిళా పోలీసులను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొండపల్లి, కళాంకరి, ఏలూరు కార్పెట్స్, ఉప్పాడ శారీ, బుదితి బ్రాస్‌వేర్ వంటి కళాలను పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ప్రమోట్ చేయాలని తెలిపింది. ఈ పాలసీ ఐదేళ్ల వరకు గానీ, కొత్త పాలసీ వచ్చే వరకు అమల్లో ఉంటుందని వెల్లడించింది. ఈ అన్ని ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపింది. టూరిజం ప్రాజెక్టుల కోసం ఆరు కేటగిరీలుగా పెట్టుబడులను ప్రభుత్వం ఆహ్వానించింది. కనీస పెట్టుబడిగా కోటి రూపాయలను నిర్దేశించిన ప్రభుత్వం దానిని సూక్ష్మ (మైక్రో) పెట్టుబడిగా పేర్కొంది. మూడు సంవత్సరాల్లో 250 నుండి 500 కోట్ల రూపాయలకు వరకు, నాలుగేళ్లలో 500 కోట్ల రూపాయల పైన పెట్టుబడులతో వచ్చే ప్రాజెక్టులను మెగా అల్ట్రా మెగా విభాగాలుగా గుర్తించి టైలర్ మేడ్‌గా రాయితీలను అందిస్తామని తెలిపింది.

### ఏపీలో పదో తరగతి
## పరీక్షల షెడ్యూల్ విడుదల



అమరావతి: ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం విడుదల చేశారు. వచ్చే ఏడాది మార్చి 17 నుంచి 31 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఒత్తిడి లేకుండా రోజు విడిచి రోజు పరీక్షలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు.

# యూపీఎస్సీ మెయిన్స్‌లో తెలంగాణ విద్యార్థుల సత్తా

## అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కదారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్–కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.



# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

● ఐదు వందల మందికి ఒక సర్వేయర్ ● 31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి ● సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ
14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం ● 15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు
● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ –2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గ మాట్లాడుతూ " ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలి. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలి. సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం "కలెక్టర్ లకు మంత్రి సూచించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జీలను ఒక్కసారి కూడాపెంచలేదు. మా ప్రభుత్వం ఏడాదిలోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలి.

**సామాజిక సర్వే :** రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి గారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చు.ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్–2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి




● ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి ● నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి ● వరంగల్ నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన రెవెన్యూ, హౌసింగ్, మంత్రి వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్–ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్ధీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీ దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 70 రోజుల్లో 50 శాతం లక్ష్యం పూర్తి

● 90 రోజుల స్పెషల్ డ్రైవ్ వివరాలు ● సత్ఫలితాలిస్తున్న సీవరేజ్ స్పెషల్ డ్రైవ్ ● పైపులైన్లు, మ్యాన్ హెూళ్లు శుభ్రం.. ఫిర్యాదులు తగ్గుముఖం ● 70 రోజుల్లో 1602 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్
● 1.22 లక్షల మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ పనులు ● వచ్చే ఏప్రిల్ నాటికి సమస్యలు లేకుండా ప్రణాళిక




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఒక క్రమపద్ధతిలో, నిరంతర పకడ్బందీ పర్యవేక్షణతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం శ్రీ. రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో "సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ – హైదరాబాద్" లక్ష్యంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభించి నేటికి 70 రోజులు పూర్తయిందన్నారు. ఈ 90 రోజుల్లో 3600 కిలో మీటర్ల సీవరేజ్ పైపు లైన్, 3 లక్షల మ్యాన్ హెూళ్లలో డీ–సిల్టింగ్ చేయడంతో పాటు.. సీవరేజ్ పై రోజూ వచ్చే ఫిర్యాదుల్ని 30 శాతం తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని 50 శాతం చేరుకున్నట్లు తెలిపారు. బుధవారం నాటికి 12673 ప్రాంతాల్లో 1602 కిలోమీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్, 1.22 లక్షల మ్యాన్ హెూళ్లలో పూడికతీత పనులు చేసినట్లు చెప్పారు. ఈ 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో జలమండలికి రోజువారీగా వచ్చే ఫిర్యాదుల్ని పరిష్కరించడంతో పాటు.. ఒక్కో టీమ్ 100 నుంచి 200 మీటర్ల మేర పైపులైన్, 20 నుంచి 25 మ్యాన్ హెూళ్లను శుభ్రం చేస్తున్నట్లు ఎండీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఎండీ తెలిపారు. మురుగు నీటి నిర్వహణలో రోజువారీగా ఉపయోగించే 220 ఎయిర్ టెక్ మిషన్లు, 146 సిల్ట్ తరలింపు వాహనాలు, సీవరేజ్ సిబ్బందినే ఇందులోనూ వాడుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ఇది సత్ఫలితాన్నిస్తే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మురుగునీటి నిర్వహణ సాఫీగా సాగేందుకు ఒక స్పెషల్ డ్రైవ్ ను ఎక్కడా నిర్వహించలేదని పేర్కొన్నారు.

**రోజూ వారీ పర్యవేక్షణకు డాష్ బోర్డ్‌లి...**

స్పెషల్ డ్రైవ్ పనుల్ని రోజూవారీగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్ బోర్డ్ ఏర్పాటు చేశామని ఎండీ అన్నారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసీసీకి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నంబర్లను జీపీఎస్ ఆధారంగా గూగుల్ మ్యాప్ లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాప్ లో ఒక బబుల్ (బుడగ) లా కనిపించేలాగా ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదుల సంఖ్యను బట్టి.. ఆ బబుల్ పరిమాణం మారుతుందని చెప్పారు. ఈ ఏర్పాటు వల్ల సమస్య తీవ్రతను బట్టి అధికారులు దాన్ని పరిష్కరించే వీలుందన్నారు. అలాగే ఈ డాష్ బోర్డును ఇప్పటి వరకు శుభ్రం చేసిన పైపు లైన్ల పొడవు, మ్యాన్ హెూళ్ల సంఖ్య వివరాలు ఫొటోలతో సహా.. అప్ లోడ్ చేసేలా రూపకల్పన చేశామన్నారు.

సిల్ట్ కార్టింగ్ వాహనాలు తిరిగే ప్రాంతాలు జీపీఎస్ సహకారంతో తెలుసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. దీంతో పనితీరు పెరగడం గుర్తించినట్లు తెలిపారు. ఎక్కడైనా కొత్త పైపులైన్ల నిర్మాణ ప్రతిపాదనను సైతం నమోదు చేసేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల రిపోర్టులను తయారు చేసి, వాటిని విశ్లేషించుకునే సౌకర్యం కల్పించామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ముగిసిన అనంతరం.. వచ్చే వానాకాలం నాటికి సీవరేజ్ సమస్యలు గణనీయంగా తగ్గేలా, సీవరేజ్ ఓవర్ ఫ్లో సాఫీగా సాగేలా తదుపరి చర్యలు చేపడతామని ఎండీ వెల్లడించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి రూపొందించుకున్న పనులన్నీ పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో కొన్ని చోట్ల నూతన పైపు లైన్ నిర్మాణం అవసరాన్ని గుర్తించామన్నారు. ఆ పనులు సైతం చేపడతామని పేర్కొన్నారు. ఏప్రిల్ తర్వాత పూర్తిగా కలుషిత నీటి సరఫరా నివారణపై దృష్టి సారిస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్ అమలు చేసేందుకు గత మూడేళ్లలో వచ్చిన సీవరేజ్ ఫిర్యాదుల్ని విశ్లేషించామని చెప్పారు. ప్రధానంగా వినియోగదారుల ఇళ్లల్లో చోకేజీ, రోడ్లపై సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యల్ని గుర్తించామన్నారు.

రోజూ వచ్చే ఫిర్యాదుల్లో 60 శాతం ఇవే వస్తున్నాయని చెప్పారు. వీటిని తగ్గించడంపై దృష్టి సారించామన్నారు. అందుకు అనుగుణంగానే పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మిగిలిన 20 రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేసి ఫిర్యాదుల శాతాన్ని తగ్గించేందుకు ఎండీ కృషి చేస్తామని చెప్పారు. రిజర్వాయర్లు, ఎస్టీపీల పర్యవేక్షణ. భవిష్యత్తులో మరిన్ని నూతన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎండీ చెప్పారు. రిజర్వాయర్లను నిత్యం పర్యవేక్షించేందుకు మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

దీని వల్ల రిజర్వాయర్లలో నీటి లభ్యత, ఎంత సరఫరా అవుతుందనే విషయం ఎప్పటికప్పుడు తెలుస్తుందన్నారు. అలాగే మురుగు నీటి శుద్ధి కేంద్రాల పర్యవేక్షణ సైతం అమలు చేస్తామన్నారు. రోజూ ఎంత మురుగు నీరు శుద్ధి చేస్తున్నారు, శుద్ధి చేసిన నీటి నాణ్యత తదితర వివరాలు తెలుసుకుంటామని ఎండీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్–2 స్వామి, డైరెక్టర్ ఆపరేషన్స్–2 అమరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం వెనుక చంద్రబాబు కృషి

● కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా రామ్‌మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. అప్పట్లో 5 వేల ఎకరాల భూమిని సేకరించడం చిన్న విషయమేమీ కాదన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును సాకారం చేసిన చంద్రబాబు నాయుడు దార్శనికత వల్లే గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల కాన్సెప్ట్ ఉద్భవించిందని ఆయన ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కృషి చేశారని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో 5 వేల ఎకరాల భూమిని సేకరించడం చిన్న విషయమేమీ కాదన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును సాకారం చేసిన చంద్రబాబు నాయుడు దార్శనికత వల్లే గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల కాన్సెప్ట్ ఉద్భవించిందని ఆయన ఉద్ఘాటించారు. దేశాభివృద్ధికి చోదక శక్తిగా ఐటీ రంగాన్ని చంద్రబాబు నాయుడు దృఢంగా విశ్వసిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో, రామ్మోహన్ నాయుడు విమానాశ్రయ నిర్వహణలో ఆవిష్కరణలను హైలైట్ చేశారు, దేశంలోని 24 విమానాశ్రయాలు అతుకులు లేని ప్రయాణీకుల ప్రాసెసింగ్ కోసం డిజియాత్ర సాంకేతికతను స్వీకరించాయని పేర్కొన్నారు. సేవలను మెరుగుపరచడానికి డేటా అనలిటిక్స్ ఉపయోగించబడుతుందని, విమానాశ్రయం కేవలం రవాణా కేంద్రంగా మాత్రమే కాకుండా ఉపాధికి మూలం , సాంస్కృతిక కేంద్రం అని ఆయన అన్నారు.

# హిందూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు

## ఎంపీ ఈటెల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోనే శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. కొంతమంది దుర్మార్గులు హిందూ ధర్మానికి వ్యతిరేకంగా, హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ ఆలయం మీద దాడి చేయడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలు వెంటాడి వాళ్లను పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే చాలా రోజులపాటు నిమ్మకు నీరెత్తరట్టుగా ప్రభుత్వం వ్యవహరించింది. ఇక్కడ ప్రాంత ప్రజల మనోభావాలను పట్టించుకునే ప్రయత్నం చేయలేదు. ఈ ప్రాంతవాసులు అనేక రోజులుగా దీక్షలు చేసి పూజలు నిర్వహించి అపవిత్రమైన జాగాలో పవిత్రతను సంతరించుకునే ప్రయత్నం చేశారు. దాన్ని కూడా నిలవరించే ప్రయత్నం చేశారు. దానికి కూడా ప్రభుత్వం దిగి రాకపోతే ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీ మీద అకారణంగా దుర్మార్గంగా పోలీసులు రక్తాన్ని కళ్ళ చూశారు. అనేక మందిపై కేసులు పెట్టి, జైల్లో పెట్టారు. చివరికి ప్రభుత్వం దిగివచ్చి ఈ ఆలయాన్ని మళ్లీ పునః ప్రతిష్ట చేస్తామని చెప్పారు. ఈ గుడి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లోకి వస్తుంది, నేను ఇక్కడ ఎంపీగా ఉన్నాను. ఈ ప్రాంత ప్రజలు ఎవరు విశ్వాసాలకు తగ్గట్టుగా వారు బ్యానర్లు పెట్టుకున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు ఆదేశాలిచ్చి మున్సిపల్ అధికారుల చేత బ్యానర్లు చింపేసినట్టుగా తెలుస్తుంది. పిచ్చి వేషాలు వేసి ఇలాంటి చిల్లర పనులు చేస్తే ప్రజాక్షేత్రంలో మంచి జరగదు. ప్రజల విశ్వాసాలతో చెలగాటమాడుతున్నారు, ఇది చెల్లదుగాక చెల్లదు. అధికారం ఉందని, పోలీసులు ఉన్నారని ఇలాంటి వెకిలి ప్రయత్నాలు చేస్తే గతంలో ఇలాంటి పనులు చేసిన వారికి ఏ గుణపాఠం అయితే మిగిలిందో అహంకారపూరితంగా ప్రజలకు మనోభావాలకు విరుద్ధమైన చర్యలు చేస్తే తప్పకుండా ఈ ప్రభుత్వం కూడా కాలగర్భంలో కలిసిపోతుందని హెచ్చరించారు. ఇంత సెన్సిటివ్ ఏరియాలో రెండు రోజుల క్రితమే ఇంటెలిజెన్స్ వ్యవస్థ మోహరించి కంటికి రెప్పలా చూసుకోవాలి కానీ ఇంత సెక్యూరిటీ మధ్యలో కూడా కళ్ళముందే బ్యానర్లు చింపారంటే మీ ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుంది. తక్షణమే బాధ్యులైన వారి మీద కేసులు పెట్టి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శాసనసభ ఏ ఒక్కరిదో కాదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మొదటిసారి ఎన్నికైన శాసనసభ్యులు 57 మంది శాసన సభలో ఉన్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శాసన సభ అందరికీ అని కాంగ్రెస్, బీఆర్ఎస్‌దో వేరే ఇంకా ఎవరిదో కాదన్నారు. శాసనసభ ఏ ఒక్కరిదో కాదని ఈ ట్రైనింగ్ సెషన్స్‌కు అందరికీ ఆహ్వానం పంపామని తెలిపారు. పాత రోజుల్లో సిద్ధాంతపరంగా భేదాభిప్రాయాలు ఉన్నా సభలో ఎవరి పాత్ర వారు పోషించారన్నారు. నేను మొదటిసారి ఎన్నికైనప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నది. నేను నాలుగోసారి సభలో ఉన్నప్పుడు పీఏసీ ప్రతిపక్షానికి ఇవ్వలేదు. ఎమ్మెల్యేలు అందరూ శాసనసభకు హాజరయ్యే సాంప్రదాయం కొనసాగించాలి. ఎమ్మెల్యేగా గెలిచి సభ రాకుండా దూరంగా ఉండకండి. ఎప్పుడు మాట్లాడే అవకాశం దొరుకుతుందా అనే దాని కోసం చూసే వాళ్ళం" అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. కాగా.. రెండు రోజుల పాటు జరగనున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల శిక్షణా తరగతుల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పట్టభద్రుల సంక్షేమానికి కృషి చేస్తా

● కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పట్టబద్రుల సంక్షేమానికి కృషి చేస్తానని కరీంనగర్ పట్టభద్రుడు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు హామీ ఇచ్చారు. బుధవారం పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఓటరు అవగాహన కార్యక్రమం లో భాగంగా కామారెడ్డిలోని ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పట్టభద్రుల సమావేశం అయి మద్దతు కోరారు. పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని, ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు మరియు 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని అన్నారు. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న కార్యక్రమంలో ఆనంద్ రావు, శ్రీనివాసరాజారామ్, రమేష్, రాజశేఖర్, బాలాజీ, నీస్సి, ఇమిత్యాజ్ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ చరిత్రను మార్చాలని చూస్తున్నారు

● మాజీ మంత్రి హరీశ్‌రావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఇచ్చిన మాట ప్రకారం 2009లోనే రాష్ట్రం ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసేవారు కాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ కాదా?అని ప్రశ్నించారు. "తెలంగాణ ఇస్తామని 2004–2009 మధ్య మాతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ మోసింది. రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నిరాహార దీక్ష చేశారు. నవంబరు 29 లేకపోతే డిసెంబరు 9 ప్రకటన లేదు. సోనియా గాంధీ దయ తలచి తెలంగాణ ఇచ్చారంటున్నారు. ఎవరో భిక్ష వల్ల తెలంగాణ రాలేదు. కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ ప్రజల పోరాట ఫలితంగా రాష్ట్రం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా ఉద్యమంలో పాల్గొన్నారా? అందరు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని జేఏసీ ఛైర్మన్ పిలుపునిస్తే రేవంత్‌రెడ్డి చేయలేదు. తెలంగాణ చరిత్రను మార్చాలని చూస్తున్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

# ఇది ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జగిత్యాల జిల్లా సారంగాపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినిల అస్వస్థతపై ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జగిత్యాల జిల్లా సారంగాపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారనే వార్త ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవ్వడంతో, సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో వారి పిల్లల క్షేమం పట్ల భయాందోళన నెలకొందన్నారు. కనీసం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా మారిందని విమర్శించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి , ఏడాది కాలంలో ఒక్కసారి కూడా సంక్షేమ పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను, విద్యార్థుల సమస్యలను తెలుసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సంక్షేమ పాఠశాలలను సందర్శించాలని డిమాండ్ చేశారు. వాటి పరిస్థితులపై సమీక్ష చేసి ఇలాంటి పరిస్థితుల్లో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కవిత ఎక్స్‌లో పోస్టు చేశారు.


# పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కమిషనర్‌పై హైడ్రా కమిషనర్ ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కుంట్లూర్ పెద్ద చెరువును కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారన్న ఆరోపణలతో నిన్నటి నుంచి హైడ్రా అధికారులు సర్వే చేస్తున్నారు. మున్సిపల్ నిధులతో రోడ్డు నిర్మాణానికి తీర్మానం చేయడంపై పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డిపై రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో త్వరలో కమిషనర్‌పై యాక్షన్ తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా కుంట్లూర్ పెద్ద చెరువు కబ్జాపై హైడ్రా సర్వే చేస్తున్న స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. కుంట్లూర్ పెద్ద చెరువును కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారన్న ఆరోపణలతో నిన్నటి నుంచి హైడ్రా అధికారులు సర్వే చేస్తున్నారు. మున్సిపల్ నిధులతో రోడ్డు నిర్మాణానికి తీర్మానం చేయడంపై పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డిపై రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో త్వరలో కమిషనర్‌పై యాక్షన్ తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చెరువు భూమిలో ఎలా రోడ్డుకు నిధులు కేటాయిస్తారని రంగనాథ్ ప్రశ్నించారు. సర్వే త్వరగా పూర్తి చేసి చెరువు, పట్టా భూమి బార్డర్‌లో రోడ్డు ఫిక్స్ చేయాలని హైడ్రా సిబ్బందికి ఆయన సూచించారు. చెరువు స్థలంలో రోడ్డు వేస్తే తొలగించాలని హైడ్రా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అయితే రోడ్డు నిర్మాణంలో థర్డ్ పార్టీ చేశారని హైడ్రా కమిషనర్‌కు పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఈ రోడ్డు విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. థర్డ్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు వారిపై కేసులు పెట్టాలి కదా ఎందుకు యాక్షన్ తీసుకోలేదని రంగనాథ్ ప్రశ్నించారు. కాగా.. కుంట్లూరులోని 185 సర్వే నెంబర్లలోని 96 ఎకరాల భూమి కబ్జాకు గురవుతోందంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆ స్థలాన్ని పరిశీలించేందుకు నిన్ననే హైడ్రా అధికారులు అక్కడకు చేరుకుని సర్వే నిర్వహించారు. కుంట్లూరులోని 185 సర్వే నెంబర్లోని 95 ఎకరాల చెరువు భూమిలో మున్సిపాలిటీ నుంచి రూ.20 లక్షలు కేటాయించి వ్యవసాయ భూమి వద్దకు సిసి రోడ్ వేసేందుకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, బంధువులు, కమిషనర్ రవీందర్ రెడ్డిలు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఇది పూర్తిగా అక్రమాలకు తావిచ్చే విధంగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కేవలం వ్యవసాయ భూమి వద్దకే రోడ్డు వేసేందుకు చెరువు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని కుంట్లూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డిలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా అధికారులు మంగళవారం చెరువు వద్దకు చేరుకుని సర్వే చేశారు. అయితే హైడ్రా అధికారులను కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిని పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి పంపించి వేశారు.

# మీకు చేతకాక పోతే గద్దె దిగండి

● ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి : రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వ స్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసు కుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగు తున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
12 డిశంబర్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ఇటీవల 'పుష్ప 2 ది రూల్ ' చిత్రాన్ని తొలిరోజే తిలకించడానికి వెళ్లిన హైదరాబాద్ కు చెందిన రేవతి అనే మహిళ నగరంలోని సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రమాదవశాత్తు మృత్యువాత పడటం,ఆమె కుమారుడి పరిస్థితి సైతం అదే తొక్కిసలాట కారణంగా అత్యంత విషమంగా ఉండటం అత్యంత దురదృష్టకరం. అయా హీరోలపై అభిమానం ఉండవచ్చు కానీ ఇలా వెలం వెర్రి లా మారి అత్యుత్సహంతో, తొందరపాటుతనంతో థియేటర్ వద్ద అత్యంత రద్దీగా వున్న లెక్కచేయకుండా మొదటి రోజు ఆటనే చూసేందుకు వెళ్లి ఎంతో అమూల్య మైన ప్రాణాలను సైతం కోల్పోయే పరిస్థితి తెచ్చుకోవడం ఎంతైనా కడు బాధాకరమైన విషయం. ఇంకా రాష్ట్రంలోని మరొక ప్రాంతంలో కూడా 'పుష్ప 2ది రూల్ 'సినిమా చూసేందుకు వెళ్లి థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మరో ఇద్దరు గాయాల పాలు కావడం ఇవన్నీ కూడా ముమ్మాటికీ మనం చేసుకున్న స్వయంకృతాపరాదమే తప్ప మరేమి కాదు. అదేమాదిరి పెద్ద పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అయినప్పుడు అత్యంత భారీ సంఖ్యలో థియేటర్ల దగ్గర తమ హీరో సినిమా చూసేందుకు అభిమానులు తరలివస్తే ఖచ్చితంగా తొక్కిసలాట జరిగే ప్రమాదముందని మరియు అంతకు మించి ' పుష్ప 2 ది రూల్ ' సినిమా హీరో అల్లు అర్జున్ ఆ థియేటర్ వద్దకు విచ్చేస్తారు అనే సమాచారం కూడా తెలిసినప్పటికి,ఇంకా గతంలో సైతం ఒకటీ అర ఇలాంటి దుర్ఘటనలు జరిగాయ నే పక్కా సమాచారం మనందరికి తెలిసిన విషయమే అయినప్పటికీ వాట న్నింటిని పెడచెవిన పెట్టి ఈ పెద్ద హీరో సినిమా చూసేందుకు క్షణికావేశంతో, విపరీతమైన ఆతృతతో, పిచ్చి అభిమానం కనబరచడం వెరసి ఇలాంటి కడు బాధాకరమైన,తీవ్ర

## మీతిమిరిన అభిమానం ప్రాణసంకటం

వ్యథ భరితమైన సంఘటనలు పదే పదే పునరావృతం కావడానికి మనకు మనమే అవకాశాలు కల్పించుకుంటుండటం అనేది ఈ సమాజానికి సంబందించి ఎంత మాత్రం ఓ ఆరోగ్యకరమైన,మంచి పరిణామం కాదు. అలాగే పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అయిన రోజు ఆయా థియేటర్ ల వద్ద వున్న క్యూ లైన్ల దగ్గర తొక్కిసలాట ఎంత మాత్రం జరుగకుండా తగినం తగా పోలీస్ వారి బలగాలను ఎల్లవేళలా మొహరిస్తునప్పటికి ,అభిమానుల హద్దు పొద్దు లేని విపరీతమైన ఉత్సహం,అతి తొందరపాటు చర్యల మూలాన మొదటికే మోసం వచ్చి,అవన్నీ కూడా బూడిదలో పోసిన పన్నీరుగా మారి ఇలాంటి ఆందోళనకర పరిస్థితిని ఆయా పెద్ద పెద్ద హీరోల అభిమానులు చేజేతు లారా కొని తెచ్చుకుంటుండటం ఏ మాత్రం వివేకమైన పనో వారు ఒక్కసారి వారి వారి మనస్సాక్షిని ప్రశ్నించుకోవాల్సిన అవసరం, సమయం అసన్నమైంది అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు తాము ఎంతో ఇష్టపడే తమ అభిమాన హీరో సినిమా రిలీజ్ అయిన తొలి రోజు అయితే కొంతమంది అభి మానులు పెట్రేగిపోతూ పెద్ద పెద్ద పోస్టర్ లను మోటార్ సైకిళ్లకు తగిలించు కో ని ర్యాలీలు చేస్తూ విచక్షణ జ్ఞానం కోల్పోయి కన్ను మిన్ను గాని మీతిమిరిన వేగంతో మోటారు సైకిళ్ళు నడపడం మూలాన రోడ్డు మీద ఏదో పనిమీద వెళ్లే సామాన్య ప్రజల ప్రాణాలకు సైతం ఒక్కొక్కసారి ఏ మాత్రం రక్షణ లేని పరిస్థి తులు పలు సందర్భాలలో ఉత్పన్నం అవుతూ ఉంటాయి అనే మాట మరెవ్వరూ కూడా కాదనలేని అక్షర సత్యం కూడా. అదేమాదిరి అభిమానులు ఎంతో ప్రాణ ప్రదంగా ప్రేమించే తమ హీరో సినిమా రిలీజ్ అయినప్పుడు వారు ఏ మాత్రం జాగ్రత్తలు పాటించకుండా విచ్చలవిడిగా రోడ్లపై లక్ష్మీ బాంబ్స్,వంకాయ బాంబ్స్, జెడలు వంటి విపరీతమైన శబ్దం వచ్చే బాణాసంచా కాల్చుతూ రోడ్డుపై వెళ్లే పాదాచారులకు,అయా వాహనదారులకు పలు సందర్భాలలో తీవ్ర ఇబ్బందులు కలిగించడం అనేది తరచుగా మనందరి కళ్ళ ముందు సాక్షాత్కరిస్తూ ఉంటుంది అనే మాట పచ్చి యదార్థం.

ఏదిఏమైన అభిమానానికి కూడా ఒక హద్దు ఉంటుంది,ఇలా హద్దులు మీరి,నేల విడిచి సాము చేస్తూ తమ విపరీత అభిమానాన్ని ఇలా వికృతరూపంలో చూపిస్తూ చివరకు అంతిమంగా ఎంతో విలువైన తమ ప్రాణాలు సైతం పోయేలా వ్యవహరించి తమ తల్లిదండ్రులకు తీవ్ర గర్భ శోకాన్ని మిగులుస్తూ ఉంటుండటం అనేది ఎంతైనా తీవ్ర శోచనీయమైన,ఎనలేని ఆవేదనతో కూడిన విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా ఇప్పటికయినా అభిమానులకు ఆయా పెద్ద పెద్ద హీరోలపై వున్న తమ వెర్రి,పిచ్చి అభిమానం ఈ స్థాయిలో అత్యంత బాధ్యతారాహిత్యంగా శృతిమించిపోయి,పరాకాష్టకు చేరుకొని విశృంఖలంగా మారకుండా అభిమానులు కాస్తంతా నిగ్రహం,హుందాతనాన్ని పాటిస్తే ఇలాంటి దీనావస్థతో కూడిన,కడు బాధాకరమైన మరణాలు ముమ్మందు భవిష్యత్ లో సంభవించవు అనడంలో ఎలాంటి సందేహానికి ఇసుమంతైనను తావు లేదు. అంతకుమించి ఏ పెద్ద హీరో కూడా తమ అభిమానులు ఇలాంటి అత్యంత సంక్లిష్ట పరిస్థితులు,హృదయవిధారక వాతావరణం కొని తెచ్చుకోవడా న్ని ససేమిరా అంగీకరించరు,ఏ మాత్రం కోరుకోరు కాక కోరుకోరు. ఈ అత్యంత చేదు నిజాన్ని ప్రతి హీరో అభిమాని గుర్తేరిగి నడుచుకుంటే ఇలాంటి ఎవ్వరూ కలలో కూడా ఊహించని అన్యూహ విషాదంతో కూడిన పరిణామాలు ప్రస్తుత,రాబోయే కాలంలో సైతం ఏ మాత్రం సంభవించవు అనే మాట సత్య దూరం కాదు. ఈ ఆనంత, మాటలకు కూడా అందని ఈ తీవ్ర దుఃఖ భరితమైన సందర్భంగా మృత్యువాత పడిన అ మహిళ కుటుంబానికి మనమంతా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,గొప్ప నివాళులు అర్పిద్దాం!

# కేసీఆర్ 'స్థానిక' వ్యూహం ఏమిటి..!?



- రెండు, మూడు సందర్భాలలో మినహా ఎక్కడా కనబడని మాజీ సీఎం
- పార్టీ పరంగా నిర్వహించిన కార్యక్రమలకు సైతం దూరం
- అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎమ్మెల్యేలకు సలహాలతో మమ
- ఉద్యమ సమయంలోనూ నెలల తరబడి ప్రజల్లో కనిపించని వైనం
- ఏడాది తర్వాత ఆయన పొలిటికల్ రీ ఎంట్రీ ఉండబోతుందంటున్న పార్టీ శ్రేణులు

- అంబీర్ శ్రీకాంత్
81859 68059

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మౌనముద్ర దాల్చి దాదాపుగా ఏడాది కావస్తోంది. తెలంగాణ రాష్ట్ర మూడో శాసన సభకు జరిగిన ఎలక్షన్స్ తర్వాత పార్లమెంటు ఎన్నికల సమయంలో తర్వాత రెండు, మూడు సందర్భాలలో మినహా మాజీ సీఎం బహిరంగంగా ఎక్కడా కనబడలేదు. పార్టీ పరంగా నిర్వహించిన కార్యక్రమల్లోనూ, ప్రజలకు పలు ఆపద సందర్భాల్లో భరోసా కల్పించడంలోనూ ప్రత్యక్షంగా కనిపించలేదు. కాగా,కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేస్ పీరియడ్ మాదిరిగా ఏడాది కాలం సమయం ఇచ్చి ఉంటారా? అనే చర్చ నడుస్తోంది.

**'ఏక్' సాల్ కే బాద్..ఎంట్రీ! :** సుమారు 40 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర, అనుభవం కలిగిన కేసీఆర్ ఒక్క ఓటమితోనే రాజకీయ తెరమీద నుంచి కనుమరుగవుతారని అనుకుంటే పొరపడినట్లేనని పింక్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉద్యమ సమయంలోనూ కేసీఆర్ కొన్ని రోజుల పాటు సుమారుగా నెలలు ప్రజల్లో కనిపించని సందర్భాలూ ఉన్నాయి. అయితే, ఈసారి మాత్రం పవర్ కోల్పోయిన తర్వాత ఏడాదిపాటు ఫాంహౌస్‌కే దాదాపుగా పరిమితమయ్యారు. అధికారంలో ఉన్న సమయంలోనూ కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన సాగించారు. ఇప్పుడు ప్రతిపక్షనేతగా మరోసారి కార్యాచరణకు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.

**సరైన సమయమిదే.. :** కేసీఆర్ మౌనం వ్యూహాత్మకమేనని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఏడాది తర్వాత ఆయన పొలిటికల్ రీ ఎంట్రీ ఉండబోతున్న దని వినికిడి. ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ అలవికాని హామీల అమలు ప్రజలకు కొంత మేరకు అర్థమయిన క్రమంలో..బీఆర్ఎస్ పక్షాన ప్రజల్లో చైతన్యం నింపి మరోసారి 'ఉద్యమ' స్ఫూర్తి రగల్చాలని ప్రణాళికలు చేస్తున్నట్టు టాక్. ఇక ఇప్పుడు 'తెలంగాణ తల్లి విగ్రహం'ను కాంగ్రెస్ సర్కారు ఆవిష్కరించిన నేపథ్యంలో గతంలో ఉన్న తల్లి విగ్రహం కాదనడం, మరోసారి తెలంగాణ ఉద్యమ సెంటిమెంటును ప్రజల్లో రేకెత్తించే అవకాశం ఇచ్చినట్లవుతున్నదనే డిస్కషన్ కూడా జరుగుతోంది. దీనికి తోడు ప్రజల్లో కాంగ్రెస్ గ్యారంటీలు అమలు కావడం లేదనే భావనను మరింత బలోపేతం చేస్తూ..'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటేందుకు కేసీఆర్ ఎంట్రీ అత్యావశ్యకం కానుంది. కేటీఆర్, హరీశ్‌రావు వంటి వారు తెర మీద కనిపిస్తున్నప్పటికీ దాదాపు పదేండ్లు తెలంగాణ సీఎంగా ఏకఛత్రాధిపత్యం వహించి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ నంబర్1గా ఉన్న కేసీఆర్..ఇప్పుడు ప్రతిపక్ష పార్టీని బలంగా ముందుకు నడిపించాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది జనవరిలో కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలతమో మమేకం కాబోతున్నారనే టాక్ కూడా వినబడుతోంది. ప్రభుత్వానికి ఏడాది సమయం ఇచ్చినప్పటికీ ఏం చేయలేకపోయిందనే వాదనను ప్రజల్లో బలంగా వినిపించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో పలు పార్టీల ప్రతిపక్ష పాత్రను పరిశీలిస్తే..ఏపీలో 151 మంది ఎమ్మెల్యేలతో వైసీపీ ఘన విజయం సాధించిన తర్వాత కొంత సమయం సుమారుగా ఏడాది కంటే ఎక్కువ సమయం ఇచ్చాకే ప్రతిపక్షంగా ప్రజాక్షేత్రంలోకి టీడీపీ, జనసేనలు వచ్చిన సంగతి పరిశీలిస్తే అర్థమవుతుంది. అదే ఫార్ములాను ఒకవేళ కేసీఆర్ ఫాలో అయితే తప్పకుండా 2025 జనవరిలో ఎంట్రీ ఉండవచ్చు.

**గులాబీ దళంలో పెరిగిన విశ్వాసం :** అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి తర్వాత నైరాశ్యం అలుముకున్న బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం విశ్వాసం పెరిగింది. భవిష్యత్తు తమదేననే భావన కేడర్‌లోకి బలంగా వెళ్లింది. నవంబర్ 29 దీక్షాదివస్, తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ, బీఆర్ఎస్ ధర్నాలు, లగచర్ల ఘటన, రైతుల సమస్యలపై గులాబీ పోరాటాలు.. వెరసి గులాబీ దళంలో ఆత్మవిశ్వాసం క్రమంగా పెరిగింది. ఇదే క్రమంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్స్ తర్వాత పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లారు. ఇక ఆ తర్వాత చేరికలకు బ్రేక్ పడింది. బీజేపీలో కొంత స్తబ్ధత నెలకొన్న క్రమంలో బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరించడం కూడా కలిసొచ్చింది. వెరసి గులాబీ దళం ప్రజాక్షేత్రంలో 'సై' అంటే 'సై' అన్నట్టుగా లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటాలనే కసితో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇలాంటి తరుణంలో కేసీఆర్ ఎంట్రీ ఇచ్చి.. కేడర్ కు దిశానిర్దేశం చేస్తే కచ్చితంగా తమ రాజకీయ స్థిరత్వాన్ని మరోసారి తిరుగులేని రాజకీయ శక్తిగా బీఆర్ఎస్ నిలుపుకునే అవకాశాలుంటాయి. అసెంబ్లీ ఎన్నికల్లో 47 % ఓటింగ్ సాధించిన పింక్ పార్టీ..లోక్ సభ ఎలక్షన్స్ సమయానికి 17 % మాత్రమే సాధించింది. ఇక ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాల్సి ఉంటుంది. చూడాలి మరి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏ రకమైన వ్యూహంతో రాబోతున్నారో..

# ఫక్తు రాజకీయ పార్టీగా మారిపోయిన 'ఆప్'!?

కె.బాపురావు
95533 07006

- అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ
- నీతిమంతమైన విధానాలు వంటి మాటలు చెప్పిన ఆప్
- నేడు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చీఫ్ అరవింద్ కేజ్రీవాల్
- ఆప్ పార్టీని ముంచెత్తుతోన్న ఢిల్లీ లిక్కర్ స్కామ్
- వరుసగా జైళ్లపాలవుతున్న పార్టీల నేతలు

అన్నాహజారె ప్రారంభించిన అవినీత వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన 'ఆమ్ ఆద్మీ పార్టీ' చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అవినీతి ఆరోపణలతో కటకటాల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. క్లీన్ పాలిటిక్స్ చేస్తామని ప్రజల్లోకి వెళ్లి ఐఆర్ఎస్ అధికారి కేజ్రీ.. 'చీపురు గుర్తు'తో ఎన్నికల్లో విజయం సాధించారు. దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా జనం ఆదరాభిమానాలు చూరగొన్నా రు. అయితే, అరవింద్ పార్టీని ఢిల్లీ లిక్కర్ స్కామ్ ముంచెత్తుతోంది. ఈ స్కామ్ కేసులో ఆప్‌కు చెందిన నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో పాటు అరవింద్ కేజ్రీవాల్ పలువురు లీడర్లున్నారు. ఈ కేసులో సిసోడియా జైలుకెళ్లగా, కేజ్రీవాల్ సైతం ఊచలు లెక్కబెడుతున్నారు. ఈ క్రమంలోనే 'ఆప్' నేత అతీషిని ఢిల్లీ సీఎం చేశారు. అవినీతి వ్యతిరేక ఉద్యమం, ప్రత్యామ్నాయ రాజకీయాలు, నీతిమంతమైన విధానాలు వంటి మాటలు చెప్పిన ఆప్.. 'ఫక్తు రాజకీయ పార్టీ'గా మారిందనే చర్చ సైతం పొలిటికల్ సర్కిల్స్‌లో ఉంది. వచ్చే ఏడాది జనవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఢిల్లీలో కేజ్రీ'వాల్' బ్రేక్ చేసేందుకు ప్రతిపక్షాలు సమాయత్తమవుతున్నా యి. అయితే, అందరికంటే ముందే ఎన్నికల సమరంలో 'ఆప్' సై అంటోంది. ఇప్పటికే తొలి, రెండో విడత జాబితాను విడుదల చేసింది. కాగా, ఆప్ రిలీజ్ చేసిన ఫస్ట్ లిస్టులో 11 మంది అభ్యర్థులుండగా, ఇందులో బీజేపీ నుంచి వచ్చిన ముగ్గురు, కాంగ్రెస్ నుంచి వచ్చిన ముగురు మొత్తం ఆరుగురు పార్టీ 'ఫిరాయింపు' నేతలకు టికెట్ ఇవ్వడం 'ఆప్' ప్రత్యామ్నాయ రాజకీయమా? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీలో ఎన్నికలకు తొలి విడత క్యాండిడేట్స్ లిస్టులో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రయారిటీనిచ్చింది. ఇక తాజాగా రిలీజ్ చేసిన సెకండ్ లిస్టులో సిట్టింగ్‌ల స్థానాలన్నింటినీ మార్చేసింది. విద్య, ఆరోగ్యం, అవినీతి వ్యతిరేకత వంటి బలమైన అంశాలతో ఇన్నాళ్లు ఢిల్లీ రాజకీయ యవనిక ఎన్నికల్లో నెగ్గిన 'ఆప్'నకు ఈ సారి రాజకీయంగా కష్టతరమైన పరిస్థితులుంటాయనే వాదనలూ వినిపిస్తున్నాయి. తమ మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్‌పైన నమ్మకమున్నపుడు పార్టీ అభ్యర్థుల్లో మార్పులు ఇంత భారీగా చేయడం వల్ల సొంత పార్టీలోనే అసంతృప్తి, అలజడి రేగడంతో పాటు లుకలుకలు బయటపడే సందర్భాలు ఏర్పడొచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్య నియంత్రణలో ఆప్ సర్కారు విఫలమైందనే ప్రతిపక్షాల విమర్శను సైతం కేజ్రీవాల్ పార్టీ ఎదుర్కోవాల్సి ఉంటుంది. దాంతో పాటు కాంగ్రెస్‌తో పొత్తుకు నో చెప్పి ఆ పార్టీలోని లీడర్లను తమ పార్టీలో చేర్చుకుని మరీ ఎమ్మెల్యే టికెట్లు ఎలా ఇస్తారనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. బీజేపీని సైద్ధాంతికంగా విమర్శించే కేజ్రీవాల్.. ఆ పార్టీ నేతలకూ రెడ్ కార్పెట్ వేసి టికెట్లివ్వడంపైన ఏం చెప్పారనే? ప్రశ్నలకు జవాబు ఇవ్వాలి. అన్నింటికన్న ముఖ్యంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి వచ్చి



కరప్షన్ చేశారనే ఆరోపణలను ఏ విధంగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటార నేది కీలకం. ఢిల్లీలో ఇటీవల గాలినాణ్యత మెరుగుపడిందని, వాయుకాలుష్యం తగ్గిందని నివేదికలు రాగా, సుప్రీం కోర్టు 'గ్రేప్-4' నిబంధనలు సడలించింది. అయితే, ఇక త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ దాడులు, ప్రతిదాడులతో పొలిటికల్ పొల్యూషన్ తారస్థాయికి చేరుతుందనే వాదనలు వినబడుతున్నాయి. చూడాలి మరి..ఈసారి దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ కోటపై ఏ పార్టీ జెండా ఎగురుతుందో.. వరుసగా మరోసారి కేజ్రీవాల్ విజయఢంకా మోగిస్తారో.. లేదా కమలవికాసం జరుగుతుందో.. చూడాలి.

# పట్టు వీడని నెతన్యాహు

- పశ్చిమ ఆసియాలో ఆగని కాల్పుల విరమణ
- 14 నెలల నుంచి కొనసాగుతున్న మారణ హెూమం
- పోతున్న పసి పిల్లల ప్రాణాలు, వినిపిస్తున్న వృద్ధుల ఆక్రందనలు
- హమాస్ కు లొంగుతే అది మళ్ళీ ఎప్పుడైనా పేట్రేగే అవకాశం
- ఓ ప్రక్క రాజీ చర్చలు అంటూనే మరోప్రక్క అమెరికా సహాయ సహకారాలు

కనుమ ఎల్లారెడ్డి
93915 23027

పశ్చిమ ఆసియాలో కాల్పుల విరమణ ఆగేటట్లు లేదు. ఇజ్రాయెల్ గాజాపై దాడులు చేస్తూనే ఉంది. హమాస్, హెబుల్లాలను నామ రూపాలు లేకుండా చేయాలనే తలంపుతో ఉన్నాడు నెత న్యాహు. ఈ దిశలో అమెరికా, ఫ్రాన్స్ నేరపిన దౌత్యం ఫలించినట్లే కనిపించినా అనుకున్న తరుణం లో ఇజ్రాయెల్ ప్రకటన మరో విధంగా ఉం ది. హమాస్ తో కాల్పుల విరమణ అంటే ఉగ్రవాదానికి తల వంచినట్లే, మాకు దేశ పౌరుల ప్రయోజనాలు ముఖ్యమే. మా పౌరులకు, మా దేశానికి హమాస్, హెబుల్లా శత్రువులే. వాటి వినాశనమే మాకు ముఖ్యం. దాదాపు 14 నెలల నుంచి కొనసాగుతున్న ఈ మారణ హెూమంలో ఎందరో నిరాశ్రాయులయ్యారు. పసి పిల్లల ప్రాణాలు, వృద్ధుల ఆక్రందనలు విన్ను ముట్టాయి. పలాస్తిన ఒక శవాల దిబ్బగా మారిపోయింది. మళ్ళీ దాని పునర్నిర్మాణం కష్టమే. వాటి అంతానికే మేము కట్టుబడి ఉన్నాం. హమాస్ తో రాజీ ఎట్టి పరిస్థితులలో ఉండదు, కాల్పుల విరమణ ఆగదు అని తేల్చి చెప్పారు. ప్రస్తుతం సిరియా సరిహద్దుల లో ఉండే మా పౌరుల క్షేమం చూడవలసిన బాధ్యత మాపై ఉంది. హమాస్ కు లొంగుతే అది మళ్ళీ ఎప్పుడైనా పేట్రేగ వచ్చు, కొత్త రూపాన్ని సంతరించుకొనుటకు ఆస్కారం ఏర్పడుతుంది. కనుక ప్రస్తుత పరిస్థితులలో కాల్పుల విరమణ ఆపే ప్రసక్తే లేదు అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. అంటే హమాస్ పై ఎంతటి పగ ఉందొ అర్థం అవుతుంది. యుద్ధాన్ని మేము ఆపాలని అమెరికా, ఫ్రాన్స్ చర్చలు జరిపి నప్పటికి మాకు హమాస్‌పై నమ్మకం కుదరలేదు మేము పరిమిత దాడులు మాత్రమే చేస్తున్నామని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కి కూడా తెలియ పరచామని నెత న్యాహు చెప్పడం గమనార్హం. హమాస్ కూడా తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడుదల చేసి ఇజ్రాయెల్‌తో ఒక ఒప్పందం చేసుకోవాలి. ఉగ్ర చర్యలు విడనాడుతామని ఓ ప్రకటన చేయాలి. కాని హమాస్ అటువంటి నిర్ణయం చేయదు. హమాస్ పూర్తి గా లొంగి పోవాలని నెత న్యాహు పట్టు పట్టడం తెలిసిందే. అమెరికా కూడా, ఒక ప్రక్క రాజీ చర్చలు అంటూనే మరోప్రక్క నెతన్యాహుకు సహయ సహకారాలు అందిస్తూ ఉంది. ఉగ్ర చర్యలను



తాము కూడా సహించమని అమెరికా చెప్పడం, ఇజ్రాయెల్ కు అండగా ఉండటం తెలిసిందే. ఇప్పటికైనా హమాస్ కళ్ళు తెరిస్తే మంచిది. లేకపోతే ఇజ్రాయెల్ అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుంటుంది. ఈ విషయం లో భారత్ ఎటువంటి స్పందన చేయలేదు. కాకపోతే ఉగ్ర సంస్థలను నిర్మూలించాల్సిందే అనే దృక్పథం తో ఉంది. అయితే దాడులు, కాల్పులు హమాస్ పైనే ఉండాలి కాని, సాధారణ పౌరులపై, ఆశ్రయం పొందుతున్న వారి పై కూడదు అనేది భారత్ తలంపు. మొత్తానికి ఇజ్రాయెల్ నేత హమాస్ వినాశనానికే కంకణం కట్టుకున్నట్లు తెలుస్తోంది. పట్టు వీడకుండా నెతన్యాహు పథకాలు రచిస్తున్నాడు. రష్యా, ఉక్రైన్ కంటే ఇది భీతావహంగా మారింది. ఒక వేళ రష్యా యుద్ధం ఆగిపోతుందేమో కాని ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల ధోరణి ఆగదు. ఈ విషయం లో ఇజ్రాయెల్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. హమాస్, హెబుల్ల లను కోలుకోకుండా చేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా కనపడుతా ఉంది. మరి పశ్చిమ ఆసియా ఈ కాల్పుల నుంచి ఎప్పటికి తేరుకుంటుందో కాలమే సమాధానం చెప్పాలి.

# ఘంటా చక్రపాణి నియామకం రాజ్యాంగ విరుద్ధం కాదా?



- గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి చైర్మన్ గా వ్యవహరించిన చక్రపాణి
- తాజాగా అంబెద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉప కులపతిగా నియామకం
- ఈ నియామకం పట్ల ప్రతిపక్ష పార్టీ ప్రధాన నేతలు సైతం ప్రశంసలు
- రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై లేదా?
- భారత రాజ్యాంగ అధికరణం 319(బి) అనురించాల్సిన అవసరం ఉంది

- జి.వి.సాయికుమార్ గుంత
9391142989.

స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కు మహా కుద్యులుగా డా. బి ఆర్ అంబెడ్కర్‌చే అభివర్ణించిన బడిన వ్యవస్థల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒకటి. అటువంటి ఉన్నత ప్రాముఖ్యత కలిగిన ఈ సంస్థలు రాజ్యాంగ హెూదాతో పాటు వాటికి చైర్మన్ గా మరియు సభ్యులుగా వ్యవహరించే వారు నిష్పక్షపాతంగా పని చేయడం కొరకు రాజ్యాంగం లోని అధికరణం 319 లో కొన్ని షరతులు విధించారు. ఒక రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి చైర్మన్ గా వ్యవహరించిన వారు ఇతర రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి చైర్మన్ గా లేదా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి సభ్యునిగా లేదా చైర్మన్ గా మాత్రమే ఎంపిక అవడానికి అర్హత కలిగి ఉన్నారు. అవి తప్ప కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ పరిధి లోని ఏ ఇతర పదవులను పొందటానికి అర్హులు కారు అని అధికరణం 319(బి) స్పష్టంగా తెలియజేస్తుంది. అంబెడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉప కులపతిగా గతంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్‌సర్వీస్ కమిషన్ చైర్మన్ గా వ్యవహరించిన ఘంటా చక్రపాణి గారి నియామకం రాజ్యాంగం లోని పైన పేర్కొన్న అధికరణంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉంది. అయినప్పటికీ సెర్చ్ కమిటీ వారి పేరును ప్రతిపాదించడం గవర్నర్ ఆమోదం తెలపడం గమనార్హం. ఈ నియామకం పట్ల ప్రతిపక్ష పార్టీ ప్రధాన నేతలు ప్రశ్న లెవనెత్తాల్సింది పోయి ప్రశంసించడం వింత విశేషం. ఇప్పటికే దేశంలో ని కొన్ని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లు రకరకాల అవినితి నిందారోపణలు ఎదురుకొంటున్నాయి. పదవి విరమణ అనంతరం ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ నియామకాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల స్వయం ప్రతిపత్తిని, స్వాతంత్ర్యత పై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. పూజ కెద్కర్ వివాదంలో చరిత్రలో తొలిసారిగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై సైతం అభ్యర్థుల్లో అనుమానాలు పుట్టుకొచ్చాయి.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి చైర్మన్ గా బ్యూరోక్రాట్లను ఎంపిక చేయడం పరిపాటిగా వస్తున్నది. అప్పటికే 30 ఏళ్ళు పైబడి ప్రభుత్వం లో పని చేస్తూ వివిధ రాజకీయ నాయకులతో సత్సంబంధాలు ఉన్న వారు స్వాతంత్రంగా, నిష్పక్షపాతంగా, బంధు ప్రీతి లేకుండా పనిచేస్తారు అని సిద్దాంతం ఏం లేదు. అయినప్పటికీ ప్రభుత్వ పెద్దలు వారికే పట్టం కడుతున్నారు.

కేసీఆర్ హయాంలో 2015 లో మాజీ డీజీపీ పేర్వారం రాములుని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థకు తొలి చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. వారు గతంలో డీజీపీ గా పదవి విరమణ చేసాక 2003 నుంచి 2005 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి చైర్మన్ గా వ్యవహరించారు. 2015 లో టిఎస్‌టిడాపా కి చైర్మన్ గా వీరి నియామకం రాజ్యాంగ విరుద్ధం అంటూ నాటి విపక్ష పార్టీ తెలుగుదేశం రాష్ట్రపతికి,గవర్నర్ కు ఫిర్యాదులు సైతం చేసింది. అయినప్పటికీ రాములు గారు 2017 వరకు ఆ పదవిని అలంకరించడం గమనార్హం. కానీ ప్రస్తుతం ఘంటా చక్రపాణి నియకం పై ప్రతిపక్షాలు స్తబ్దుగా ఉన్నాయి. చక్రపాణి గారి నియామకం సమర్ధించే వాళ్ళ వాదన ఏంటంటే సెర్చ్ కమిటీ పేరు ప్రతిపాదిస్తే దాన్ని గవర్నర్ ఆమోదం తెలిపారు, ఇందులో ప్రభుత్వ జోక్యం లేదు. కాబట్టి ఇది ప్రభుత్వ ఎంపిక కాదు అని. కాని అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 1982 లో రాష్ట్ర శాసనసభ చట్టం ద్వార ఏర్పాటైంది. రాష్ట్ర గవర్నర్ ఛాన్సలర్ గా వ్యవహరిస్తారు. దానితోపాటు అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ చట్టం 1982 సెక్షన్ 10 ప్రకారం సెర్చ్ కమిటీ ముగ్గురు పేర్లను ప్రభుత్వానికి సూచిస్తే అందులో ఒకరిని ఉపకులపతిగా ఎంపిక చేస్తుంది. కాబట్టి ఘంటా చక్రపాణి గారి నియామకం ప్రభుత్వ నియామకం కింద పరిగణించకుండా ఉండటం ఎంతవరకు సబబు ? ఇది రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధం కాకుండా ఎలా ఉంటుంది.

ఇవే కాకుండా సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు గవర్నర్లుగా, రాజ్యసభ సభ్యులుగా ఎంపికవ్వడంపై కూడా పౌరుల్లో రాజ్యాంగ సంస్థలు, న్యాయస్థానాల సమగ్రత, నిబద్ధత,స్వతంత్రత పై అనుమానాలు కలిగిస్తున్నాయి. రాజ్యాంగాన్ని లెటర్ అండ్ స్పిరిట్ గా ప్రభుత్వాలు పాటించినప్పుడే మన రాజ్యాంగ నిర్మాతల కి మనం ఇచ్చే అసలైన నివాళి,మన దేశానికి ఇచ్చే గౌరవం. పోటీలు పడి ఎత్తైన అంబెడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ఆ మహాను బావుడి కన్న కలలు,ఆశయాలకోసం ఏం చేస్తున్నాం అన్నది ప్రశ్నించుకోవాలి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భాన, ఈ న్యాయ మూల గ్రంధాన్ని లొసుగులు వేతక్కుండా, తూట్లు పొడవకుండా మనసా వాచా కర్మణా రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై, చేయించా ల్సిన భాధ్యత ప్రజల దగ్గరి నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి వరకు ఉంది.

సూర్య
హైదరాబాద్
గురువారం
12 డిసెంబర్ 2024


## తైవాన్ చుట్టూ చైనా బలగాల మోహరింపు

- తైపీ వేర్పాటువాదాన్ని సహించమని హెచ్చరికలు
- మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనట్టు సిద్ధమైన చైనా నౌకాదళం

తైవాన్ : తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి. తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకొంటామని చెప్పింది. వేర్పాటువాద కార్యకలాపాలను ఏమా త్రం సహించమని పేర్కొంది. చైనాలోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ వి భాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లా డుతూ "తైవాన్ వేర్పాటువాదులు బాహ్య శక్తులతో కుమ్మక్కయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటా నికి, తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం" అన్నారు. మరోవైపు ఈ మోహరిం పులు ఎందుకోసమనే అంశంపై పీఎల్ఏ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరి కాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈనేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఒకరు ఆంగ్లవార్తా సంస్థతో మాట్లాడుతూ.. అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజులపాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆ మేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనా వేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. మంగళవారం తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది. గతంలో చైనా చేసిన యుద్ధ విన్యాసాల కంటే ఇది తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది.



# మహా మంత్రివర్గ విస్తరణ షురూ



- ఢిల్లీ చేరిన ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్
- అధిష్టాన పెద్దలకు మంత్రివర్గ కూర్పుతో కూడిన జాబితా సమర్పణ
- 14వ తేదీన మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశం
- ఏక్‌నాథ్ షిండే వర్గానికి రెవెన్యూ మంత్రిత్వ శాఖ ఇచ్చే ఆస్కారం

న్యూఢిల్లీః మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్.. దేశ రాజధానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం హస్తినకు రావడం ఇదే తొలిసారి. రెండు రోజలు పాటు దేశ రాజధానిలో గడిపారు. తన ఢిల్లీ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలను మర్యాదపూరకంగా కలుసుకోనున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతోనూ సమావేశం అయ్యారు. ఫడ్నవిస్. మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారురు. మంత్రివర్గ కూర్పుతో కూడిన జాబితాను సైతం ఆయన తన వెంట తెచ్చుకున్నారు. దీనిపై అధిష్టానంతో చర్చించిన అనంతరం ఆమోద ముద్ర వేయించుకోన్నారని సమాచారం. ఈ నెల 14వ తేదీన మహారాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశం ఉంది. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన శివసేనకు హోమ్ శాఖ ఇవ్వట్లేదని సమాచారం. అలాగే- కీలకమైన రెవెన్యూ మంత్రిత్వ శాఖను కూడా కేటాయించే అవకాశం లేదని చెబుతున్నారు. దీనికి బదులుగా మున్సిపల్ మంత్రత్వ శాఖను ఇస్తారని తెలుస్తోంది.

మహారాష్ట్ర మంత్రివర్గంలో గరిష్ఠంగా 43 బెర్తులకు చోటు లభిస్తుంది. ముఖ్యమంత్రితో కలుపుకొని బీజేపీకి 21 మంత్రి పదవులు లభించే అవకాశం ఉంది. మిగిలిన వాటిని మహాయుతి మిత్ర పార్టీలు శివసేన, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ వర్గానికి చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి దక్కొచ్చు. ఇందులో శివసేన- 12, ఎన్సీపీ (అజిత్ పవార్)కి 10 బెర్తులు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు
# 26 మంది పాలస్తీనియన్లు మృతి



హమాస్ : ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుస దాడులు పాలస్తీనా పౌరుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. తాజాగా గాజా లో టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 26 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈమేరకు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ సరిహద్దులోని బీట్ లాహియాలో దాడులు జరిగాయి. దీంతో ప్రజలు స్థానభ్రంశం అయ్యారు. ఈక్రమంలో ఆయా ప్రజలు ఆశ్రయం పొందుతున్న ఓ ఇంటిపైన కూడా దాడి జరగడంతో 19 మంది మరణించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది ఉండటం గమనార్హం. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై దాడి జరిగింది. ఈ దాడిలో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు కమాల్ అద్వాన్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అయితే, ఈ దాడికి సంబంధించి టెల్‌అవీవ్ ఎలాంటి ప్రకటన చేయలేదు. గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మంది ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా తీసుకెళ్లింది. దాంతో ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు చేస్తోంది. టెల్‌అవీవ్ దాడులతో ఇప్పటివరకు 44వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు అక్కడి ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## ఆపరేషన్ 'యారో ఆఫ్ బషన్'

- ఇజ్రాయెల్ దెబ్బకు కుదేలవుతున్న సిరియా
- కోలుకోలేని విధంగా దెబ్బతిన్న సేనలు
- కొన్నేళ్ల ముందు నుంచే ప్లానింగ్ చేసినట్టు సమాచారం
- అసద్ సర్కారు పతనంతో దీనిని అమలు చేసిందంటున్న పరిశీలకులు



సిరియా: సిరియా పతనం నుంచి వీలైనంత లబ్ధిపొందేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నాలను తీవ్రం చేసింది. డమాస్కస్‌ను హయాత్ తహరీర్ అల్-షామ్ (హెచ్‌టీ ఎస్) రెబల్స్ ఆక్రమించిందే తడవుగా టెల్‌అవీవ్ ఒక్కసారిగా వ్యూహం మార్చిం ది. 'ఆపరేషన్ యారో ఆఫ్ బషన్'ను ప్రారంభించింది. దీంతో సిరియా లోని వై మానిక స్థావరాలు, నౌకాదళ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వందల సంఖ్యలో వైమానిక దాడులు చేస్తోంది. బషన్ అనేది ఇజ్రాయెల్ ఉత్తర దిశగా సిరియా వైపు ఉండే భూభాగాన్ని సంబోధిస్తూ ఆ దేశ ఆధ్యాత్మిక గ్రంథాల్లో వాడే పదం.

డిసెంబర్ 7వ తేదీ రాత్రే..

సిరియాలో రెబల్స్ కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న ఇజ్రాయెల్.. డిసెంబర్ 7వ తేదీ అర్ధరాత్రే బషర్ ప్రభుత్వం ఇక నిలవలేదని నిర్ణయానికి వచ్చేసింది. దీంతో సిరియాలోని వందల కొద్దీ వ్యూహాత్మక స్థావరాలను ధ్వంసం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకొంది. తొలుత సిరియా వాయుసేన యుద్ధవిమానాలు, తీరప్రాంతంలో మోహరించిన క్షిపణులు, సబ్‌మెరైన్లు, నౌకలను ధ్వంసం చేయాలని ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ణయించుకొంది. డిసెంబర్ 10వ తేదీన దాదాపు 350 యుద్ధ విమానాలతో .. అనుకున్నట్లే 320 లక్ష్యాలపై విరుచుకుపడింది. మొదటి రోజే సిరియా వాయుసేన, నేవీ ఆయుధాలను 80శాతం దెబ్బతీశాయి. అల్ బయద, లతాకియా పోర్టులు ధ్వంసమైపోయాయి. 15 వరకు నౌకలను పేల్చేయగా.. రాడార్లు, క్షిపణులు, అటాక్ హెలికాప్టర్లు దెబ్బతిన్నాయి. ఈ ఆపరేషన్ కోసం ఇజ్రాయెల్ ఏళ్ల తరబడి సేకరించిన ఇంటెలిజెన్స్, ప్లానింగ్ ఉపయోగపడ్డాయి. తన మిత్రదేశమైన సిరియాలో ఆయుధాలను ధ్వంసం చేస్తుంటే.. ఇరాన్ చూస్తూ ఉండిపోవాల్సి వచ్చింది. 1974 ఇజ్రాయెల్-సిరియా మధ్య జరిగిన లైన్ ఆఫ్ కంట్రోల్ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరీ టెల్‌అవీవ్ దళాలు సిరియాలో భూభాగంలోకి చొచ్చుకుపోయాయి. రాజధాని డమాస్కస్‌కు 20 కిలోమీటర్ల దూరం వరకు నెతన్యాహు సేనలు ట్యాంకులను తీసుకెళ్లాయి.

ఇజ్రాయెల్‌కు ఇదేం కొత్తకాదు..

గతంలో కూడా పలు మార్లు ఇజ్రాయెల్ దళాలు సిరియాపై దాడులు చేశాయి. వీటిల్లో 2007లో అక్కడి న్యూక్లియర్ రియాక్టర్‌ను ధ్వంసం చేయడం కీలకమైనది. ఇక 1967లో ఆపరేషన్ యాష్, 1981లో ఆపరేషన్ ఒసిరాక్ వంటివి ఉన్నాయి.

అమెరికా-ఇజ్రాయెల్ కుట్ర: ఇరాన్

మరోవైపు ఇరాన్ మాత్రం అమెరికా-ఇజ్రాయెల్ కుట్రలు పన్నే సిరియాలో బషర్ ప్రభుత్వాన్ని కూల్చేశాయని ఆరోపించింది. తాజాగా ఆ దేశ ఆధ్యాత్మికవేత్త అయాతొల్లా అలీ ఖమేనీ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వీరికి సిరియా పొరుగు దేశం కూడా సాయం చేసిందని నర్మగర్భవ్యాఖ్యలు చేశారు. యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్‌పై ఎంత ఒత్తిడి సృష్టిస్తే అంత బలోపేతం అవుతుందని ఖమేనీ పేర్కొన్నారు. ఇరాన్ భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోడీ మిత్రుల కోసమా?
# బ్యాంకులు ఉన్నది



- ప్రైవేట్ ఫైనాన్షియర్లుగా మార్చేసారంటూ కేంద్రంపై రాహుల్ ధ్వజం
- అపరిమిత నిధుల వనరుగా ఉపయోగించడం ఇకనైనా ఆపండని డిమాండ్

డిల్లీ: అదానీ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలన్న డిమాండ్‌తో గత కొద్ది రోజులుగా విపక్షాలు ఆందోళనలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ( మాట్లాడుతూ.. కేంద్రంపై మరోసారి విమర్శలు గుప్పించారు. తమ స్నేహితుల కోసం మోదీ సర్కారు ప్రభుత్వ రంగ బ్యాంకులను అపరిమిత నిధుల వనరుగా ఉపయోగించడం ఇకనైనా ఆపాలని అన్నారు. ఆల్‌ఇండియా బ్యాంకింగ్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్‌కు చెందిన ప్రతినిధులతో రాహుల్ బుధవారం సమావేశమయ్యారు. దీనికి సంబంధించి 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు. "ప్రజాప్రయోజనాల కంటే లాభాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ రంగ బ్యాంకుల ను ఒత్తిడికి గురిచేస్తున్నారు. దీంతో వారు సమర్థంగా ప్రజలకు సేవ చేయలేకపోతున్నారు. సిబ్బంది కొరత, క్లిష్టమైన పని వాతావరణం మధ్య నలుగుతున్నవారిని అసాధ్యమైన లక్ష్యాలు చేరుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళా ఉద్యోగులకు సమాన అవకాశాలు, ఉద్యోగంలో పురోగతి కల్పించట్లేదు" అని రాహుల్ కేంద్రంపై మండిపడ్డారు. రాహుల్ వినూత్న నిరసన.. రక్షణమంత్రికి గులాబీలు ఇచ్చి..

" ప్రతి భారతీయుడి కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు సేవలు అందించాలి. ఎంతోమందికి జీవనాడి లాంటి ఈ బ్యాంకులను మోదీ సర్కారు మాత్రం కొన్ని ధనిక, శక్తిమంతమైన సంస్థలకు ప్రైవేట్ ఫైనాన్షియర్లుగా మార్చేసింది. వారి మోసపూరిత స్నేహితులకు అపరిమిత నిధులు ఇచ్చే వనరులుగా ప్రభుత్వ రంగ బ్యాంకులను చూడటాన్ని మోదీ ప్రభుత్వం ఇకనైనా మానుకోవాలి" అని రాహుల్ దుయ్యబట్టారు.

నాపై ఆ వ్యాఖ్యలను తొలగించండి..

మరోవైపు, రాహుల్ నేడు పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. సభల్లో తనపై భాజపా నేతలు చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ ఎంపీ మీడియాకు చెప్పారు. "సభా కార్యకలాపాలు కొనసాగాలనే మేం కోరుకుంటున్నాం. సభల్లో చర్చ జరగాలి. కానీ, భాజపా నేతలు మాత్రం ప్రతిపక్షంపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నాకు వ్యతిరేకంగా వారు ఏమైనా చేసుకోనివ్వండి. డిసెంబరు 13న పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరగాలి" అని రాహుల్ కోరారు.

## 'ఓట్ జిహాద్' లాంటి పదాలు వాడితే చర్యలు

### చట్టపరంగా చర్యలుంటాయని ఈసీ హెచ్చరికలు




న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 'ఓట్ జిహాద్' అనే పదాన్ని పలువురు నేతలు వినియోగించడంపై మహారాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కిరణ్ కులకర్ణి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో వాడిన అలాంటి పదాలన్నింటిని ప్రస్తుతం తాము స్క్రీన్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సమక్షంలో అలాంటి పదాలను ప్రయోగించడం వల్ల చట్టపరంగా, భాషాపరంగా, సామాజికపరంగా పడే నెగెటివ్ ప్రభావాన్ని ప్రస్తుతం తాము మదింపు చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర విశ్లేషణ అనంతరం ఈ తరహా పదాలను వాడిన నేతలపై తగిన చర్యలు తీసుకుంటామని కిరణ్ కులకర్ణి వెల్లడించారు. అటువంటి పదాలను వాడొద్దని రాజకీయ పార్టీల నేతలకు ఆయన సూచించారు. వివాదాస్పద పదాల పుట్టుక, వాటి అర్థాలు, గూఢార్థాలపై విశ్లేషణ చేయడం అనేది దీర్ఘకాలిక స్క్రీనింగ్ ప్రక్రియలో ఒక భాగమన్నారు. అసెంబ్లీ పోల్స్ వేళ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు మహారాష్ట్రలో మొత్తం 659 కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పలుచోట్ల పోలింగ్ బూత్‌లను క్యాప్చరింగ్ చేసి ఓట్లు వేయించుకున్నారనే అభియోగాల్లో వాస్తవికత లేదని కిరణ్ కులకర్ణి స్పష్టం చేశారు.

# జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం చెల్లదు

న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మెన్, ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధనఖర్‌పై ఇండియా కూటమికి చెందిన ప్రతిపక్ష పార్టీలు అవిశ్వాస తీర్మా నం ప్రవేశపెట్టాయి. మంగళ వా రం రాజ్యసభ సెక్రటరీ జెనరల్ కు ఈ అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ప్రతిపక్ష పార్టీలు సమర్పించాయి. అయితే ఈ అవిశ్వాస తీర్మానం ప్రస్తుత శీతకాల సమావేశాల్లో చెల్లుబాటు కాదని తెలుస్తోంది.

అవిశ్వాస తీర్మానంపై నిబంధనలు ఏంటి?

పార్లమెంటు నిబంధనల ప్రకారం.. రాజ్యసభ చైర్మెన్ పై అవిశ్వాస తీర్వానం సమర్పించాలంటే అందుకు ముందుగానే 14 రోజుల నోటీసులివ్వాలి. కానీ ప్రస్తుతం శీతాకాల సమావేశాల్లో మరో 10 రోజుల మాత్రమే నడుస్తాయి. ఈ కారణంగా ఈ అవిశ్వాస తీర్మానం ప్రస్తుతానికి చెల్లుబాటు కాదు. దీంతో అధికార కూటమి పార్టీలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్ష పార్టీల రాజకీయ ఎత్తు మాత్రమేనని వ్యాఖ్యానిస్తున్నాయి.

అవిశ్వాస తీర్మానం ఎందుకు?

రాజ్యసభ చైర్మెన్ జగ్దీప్ ధనఖర్ పక్షపాతం చూపుతున్నారని ఆయన తీరు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి మాత్రమే లాభం చేకూర్చేలా ఉందని ఇండియా కూటమి పార్టీలు తీవ్రంగా ఆరోపణలు చేశాయి. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు సభలో మాట్లాడడానికి ఆయన అనుమతి ఇవ్వడం లేదని. ఎప్పుడూ ప్రతిపక్ష పార్టీ నాయకుల మైక్ స్వి చాఫ్ చేయిస్తారిన ఆయనపై తరుచూ ప్రతి పార్టీ సభ్యులు ఆరోపణలు చేస్తూనే ఉన్నారు.



రాజ్యసభ చైర్మెన్ ని తొలగించడానికి నిబంధనలివే..

రాజ్యసభ చైర్మెన్ ని తొలగించాలంటే కనీసం 50 మంది ఎంపీలు ఒక నోటీస్ ఇవ్వాలి. అయితే ఆ నోటీసు పార్లమెంటు సమావేశాలు ముగిసే 14 రోజుల ముందే ఇవ్వాలి. రాజ్యసభ్యలో సింపుల్ మెజారిటీతో ఆ నోటీసుని రాజ్యసభ జరిగే సమయంలో లేదా ముగిసిన తరువాత అయినా లోక్ సభలో దీన్ని అమోదించవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 దీన్ని గురించే ప్రస్తావన ఉంది.

రాజ్యసభ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మనం ప్రవేశ పెట్టిన తరువాత ప్రతిపక్ష కూటమిలో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపీ సుష్మిత దేవి మాట్లాడతూ.. "టిఎంసి ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ పరంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికే మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాం. మోడీ ప్రభుత్వం పార్లమెంటు వ్యవస్థని హత్య చేస్తోంది.. అందుకే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. ప్రజల సమస్యల గురించి ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడడానికి వారు అనుమతి ఇవ్వడం లేదు. మేము ప్రజా సమస్యలపై చర్చ జరగాలని కోరుకుంటుంన్నాం. మా నాయకురాలు మమతా దీదీ నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల, మణిపూర్, రాష్ట్రానికి (పశ్చిమ బెంగాల్) నిధులు వంటి అంశాలపై పార్లమెంటులో ప్రశ్నించాలని మాకు సూచనలు చేశారు. కానీ బిజేపీ ఈ అంశాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఇతర అనవసర అంశాలను తీసుకొస్తుంది. పైగా మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదు. ఒకవేళ చర్చ జరిగితే మేము తప్పకుండా బిజేపీ వైఫల్యాలపై నిలదీస్తామని వారి భయం. బిజేపీకి చైర్మెన్ జగ్దీప్ ధన్‌కర్ అండగా నిలబడుతున్నారు. అందుకే ఆయనకు వ్యతిరేకంగా నో కాన్ఫిడెన్స్ మోషన్ ప్రవేశ పెట్టం. ఇది రాజ్యాంగ బద్ధమే.. ఇది నిబంధనలకు వ్యతిరేకంగా కాదు. మరో వైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు అదానీ అవినీతిపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ.. పార్లమెంట్ పరిసరాల్లో నిరసనలు చేస్తున్నాయి.

# భారత్‌కు రెండు వైపులా తరుముకొస్తున్న శత్రువులు



- క్లియరెన్స్ లేకుండానే పాకిస్తానీయులకు బంగ్లా వీసాలు
- జూలై-ఆగస్టు అల్లర్ల వెనక "మాస్టర్ మైండ్" యూనస్
- పాకిస్తాన్ నుండి భారీ సంఖ్యలో ఆయుధాల కొనుగోలు
- దేశం చట్టపరమైన హక్కులను ఉల్లంఘిస్తుందన్న భారత్
- బంగ్లాలో యూరోపియన్ యూనియన్ రాయబారి మైఖేల్ మిల్లర్
- భారత్ ఆందోళనలను లైట్ తీసుకుంటున్న బంగ్లాదేశ్
- ఆపోహలను భారతదేశమే పరిష్కారించుకోవాలని యూనస్ సూచన

న్యూఢిల్లీః బంగ్లాదేశ్ నిజ స్వరూపం ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తూర్పు పాకిస్తాన్ పేరును సార్థకం చేసుకోవాలని అనుకుంటుంది. యూనస్‌ని రబ్బర్ స్టాంప్ చేసి పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఆర్మీ, గేమ్ అడుతున్నట్లు కనిపిస్తుంది. పరిస్థితులన్నీ ఈ కామెంట్లకు తగ్గట్లే ఉన్నాయ్. భారత్‌తో బంగ్లా సంబంధం క్షీణిస్తున్న నేపథ్యంలో.. పాకిస్తానీయులు బంగ్లాదేశ్ వెళ్లడానికి సెక్యూరిటీ క్లియరెన్స్ ఎత్తేశారు. బంగ్లా పాకిస్తాన్‌కు దగ్గరౌతుందనడానికి ఇది పెద్ద నిదర్శనంగా కనిపిస్తోంది. అంటే.. బంగ్లా, పాక్ కలిసి భారత్‌ను టార్గెట్ చేస్తున్నారా? అసలు, బంగ్లా చీఫ్ అడ్వైజర్ యూనస్ లక్ష్యం ఏంటీ..? బంగ్లాను మిలటరీ నడిపిస్తుందా..? అంతర్జాతీయ ఒత్తిడిని తగ్గించుకోడానికే నోబుల్ గ్రహీత యూనస్ చేతికి అధికారమిచ్చారా? బంగ్లా మరో ఇస్లామిక్ దేశంగా మారనుందా..? ఇండియా సహకారంతో స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్, భారత్‌కే ముప్పుగా మారుతుందనే సందేహం వస్తోంది. బంగ్లాదేశ్‌లో మధ్యంతర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే.. భారత వ్యతిరేక పాకిస్తాన్‌కు మరింత దగ్గరవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయ్. విద్యార్థి ఉద్యమంతో మొదలైన బంగ్లాదేశ్ ఉద్రిక్తత.. తర్వాత, భారత వ్యతిరేక ఉద్యమంగా మార్పు చెందడం చాలా అనుమానాలను రేపింది. బంగ్లాదేశ్ మిలటరీ కనుసన్నల్లో ఏర్పాటైన యూనస్ మధ్యంతర ప్రభుత్వం దీనికి మరింత ఆజ్యం పోసింది. నోబుల్ శాంతి బహుమతి పొందిన ముహమ్మద్ యూనస్.. తన దేశాన్ని తీవ్రమైన అశాంతి దిశగా నడిపే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా, యూనస్‌కి అధికారం వచ్చిన తర్వాత ఉగ్రవాదుల్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు బంగ్లాదేశ్ మరింత దగ్గరయ్యింది. పాకిస్తాన్ నాయకులతో పెరిగిన సంప్రదింపుల నుండీ పాక్‌తో చేసుకుంటున్న మిలటరీ ఒప్పందాల వరకూ చాలా అంశాల్లో పాక్-బంగ్లాదేశ్‌ల మధ్య బంధం బలపడుతూ ఉంది. ఇటీవల, బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి భారీ సంఖ్యలో ఆయుధాలను కొనుగోలు చేసింది. దీని తర్వాత, కొన్ని రోజుల క్రితమే, బంగ్లాదేశ్- భారత్ సరిహద్దుల్లో అత్యంత బలమైన వార్ డ్రోన్లను మొహరించింది. నిఘా కోసం మాత్రమే పెట్టామంటూ బొంకింది కూడా. ఇక, తాజాగా, మిలటరీ ఆదేశాలతో నడుస్తున్న యూనస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో పాకిస్తానీయులు బంగ్లాదేశ్ రావాలంటే సెక్యూరిటీ క్లియరెన్స్ తప్పనిసరిగా ఉండేది. అలాంటిది, ఇప్పుడు ఆ క్లియరెన్స్ ఏమీ లేకుండానే వీసాలకు అనుమతి ఇచ్చేశారు. అంటే, పాక్ ఉగ్రవాదులు కూడా స్వేచ్ఛగా బంగ్లాదేశ్‌లోకి అడుగుపెట్టడానికి ఎంట్రీ మరింత సులువుగా మార్చారు. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్యూరిటీ సర్వీసెస్ విభాగం.. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు ఆ దేశ స్థానిక మీడియా చెప్పింది. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై అక్కడ నుండి ఎలాంటి కామెంట్లూ రాలేదు. గతంలో, తమ దేశంలోకి ఉగ్రవాదుల్ని రాకుండా అరికట్టడానికి చేసిన చట్టాన్ని ఇప్పుడు ఎందుకు ఎత్తేశారనే దానిపై ఎలాంటి విశ్లేషణా లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. 2019 నుండి.. పాకిస్తాన్ పౌరులు బంగ్లాదేశ్ వీసా పొందాలంటే బంగ్లా సెక్యూరిటీ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ నుండి "నో అబ్జెక్షన్" సర్టిఫికేట్ పొందాలి. ఆ సమయంలో పాకిస్తాన్-బంగ్లాదేశ్ మధ్య కొనసాగుతున్న రాజకీయ, దౌత్యపరమైన ఉద్రిక్తతల మధ్య భద్రతా ప్రోటోకాల్స్‌లో భాగంగా ఈ విధానం ప్రవేశపెట్టారు. అయితే, మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పాకిస్తాన్-బంగ్లాదేశ్ సంబంధాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ విధానాన్ని రద్దు చేశారు. ఇకపై, సెక్యూరిటీ క్లియరెన్స్ అవసరం లేదంటూ నిర్ణయం తీసుకున్నారు. నవంబర్‌లో కరాచీ నుండి చిట్టగాంగ్‌కు నేరుగా కార్గో నౌకల తరలింపును బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతించిన ఒక నెల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. డిసెంబర్ 3న, బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత బేగం ఖలీదా జియాను తన ఇంటిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఈ ప్రకటన రావడం చర్చకు దారి తీసింది. దేశ భద్రతకు అవసరమైన ఈ చర్యను మాఫీ చేయడంపై చాలా మంది విమర్శలు కూడా చేస్తున్నారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదాలో లేకపోయినప్పటికీ.. ఆమే సలహా మేరకే ఇది జరిగినట్లు కొందరు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో.. బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ కనుసన్నల్లో గవర్నమెంట్ చీఫ్ సలహాదారుగా ఉన్న యూనస్ రబ్బర్ స్టాంప్‌లా వ్యవహరిస్తున్నారనే కామెంట్లు వస్తున్నాయి. ప్రస్తుతం, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఉగ్రవాదులు, ఛాందసవాదులను అనుమతించే "ఫాసిస్ట్ పాలన" నడుస్తుందని ఆరోపించారు. డిసెంబర్ 8న లండన్‌లో విదేశీ అవామీ లీగ్ మద్దతుదారుల సమావేశానికి వర్చువల్‌గా చేసిన ప్రసంగంలో హసీనా ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రభుత్వాన్ని కూలదోసిన జూలై-ఆగస్టు అల్లర్ల వెనక యూనస్ "మాస్టర్ మైండ్" ఉందని కూడా ఆమె ఆరోపించారు. ఆగస్టు 5 నుండి, మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధుల ప్రార్థనా స్థలాలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయనీ.. యూనస్ పాలనలో జమాత్, ఉగ్రవాదులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ విమర్శించారు. కాల్పులు, హత్యలకు పాల్పిడిన ఉగ్రవాదులు, నేరస్థులకు యూనస్ ప్రభుత్వం క్షమాభిక్ష కల్పిస్తోందని హసీనా ఆరోపించారు. హసీనా విడుదల చేసిన 37 నిమిషాల ఆడియో రికార్డింగ్‌ను బంగ్లాదేశ్ స్టూడెంట్స్ లీగ్, బంగ్లాదేశ్ అవామీ లీగ్ ఫేస్‌బుక్ పేజీలో షేర్ చేశారు. అయితే, ఈ కీలక పరిణామల మధ్య తాజాగా భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ డిసెంబర్ 9న ఢాకా పర్యటించారు. అక్కడ, యూనస్‌తో సమావేశమైన మిస్రీ%ొ% బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల భద్రతపై ఆందోళనను తెలియజేశారు. "సాంస్కృతిక, మత, దౌత్యపరమైన ఆస్తులపై దాడులు చేయడం విచారకరమని" మిస్రీ, యూనస్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల, దేశ ద్రోహం కేసులో బంగ్లా పోలీసులు అరెస్ట్ చేసిన ఇస్కాన్ గురువు చిన్మోయ్ కృష్ణ దాస్ కేసును వాదించే న్యాయవాదిని కూడా కేసును వాదించకుండా నిరోధించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దేశం చట్టపరమైన హక్కులను ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తున్నారు. ఇక, బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితిపై యూరోపియన్ యూనియన్ కూడా స్పందించింది. యూనస్ నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం చట్టపరమైన పాలనకు ప్రాధాన్యతనివ్వాలని, విధి విధానాలను గౌరవించాలని, దేశ పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడాలని కోరింది. బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై తీవ్రంగా స్పందించింది. బంగ్లాదేశ్‌లోని యూరోపియన్ యూనియన్ రాయబారి మైఖేల్ మిల్లర్.. యూనస్‌తో పాటు బంగ్లా విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్, మరో 19 మంది యూరోపియన్ యూనియన్ దౌత్యవేత్తలతో ఢాకాలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా.. "మీరు ఏం చేస్తున్నారో విశ్లేషించుకోవాలనీ.. బంగ్లాదేశ్ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం చాలా ముఖ్యం" అని మిల్లర్ చెప్పినట్లు తెలుస్తోంది. అలాగే, ఫ్రాన్స్‌లోని పారిస్‌కు చెందిన మానవ హక్కుల సంస్థ జస్టిస్ మేకర్స్ బంగ్లాదేశ్ కూడా.. దేశంలో హక్కుల ఉల్లంఘనను ఎదుర్కోవాలని గతంలో ఈయూ రాయబారులకు విజ్ఞప్తి చేసింది. ప్రముఖ ఫ్రెంచ్ మానవ హక్కుల కార్యకర్త, జస్టిస్ మేకర్స్ బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు అయిన రాబర్ట్ సైమన్, మాట్లాడుతూ.. ఇందులో అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాలని కోరారు. అయితే, భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఢాకా పర్యటన సందర్భంగా బంగ్లాదేశ్ అసలు స్వరూపం స్పష్టంగానే అర్థమయ్యింది. మొన్నటి వరకూ భారత్ సహకారానికి ప్రాధాన్యత ఇచ్చిన బంగ్లాదేశ్ ఇప్పుడు భారత్ ఆందోళనలను లైట్ తీసుకుంటున్నట్లు కనిపించింది. మిస్రీ అభ్యర్థనలను పట్టించుకోకపోగా%ొ% ఆ దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడులు భారత్ మీడియా చేస్తున్న పుకార్లు తప్ప మరోటి కాదన్నట్లు బంగ్లా విదేశాంగ శాఖ పేర్కొంది. యూనస్ సైతం దానికే వంత పాడినట్లు తెలుస్తోంది. పొరుగు దేశాలతో బంగ్లాదేశ్ దౌత్య సంబంధం క్లోజ్‌గా, బలంగా ఉంటుందని చెబుతూనే రెండు దేశాల మధ్య ఉన్న ఆపోహలను భారతదేశమే పరిష్కారించుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. అలాగే, మాజీ ప్రధాని షేక్ హసీనాను ఇంకా భారత్‌లోనే ఉంచడంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ%ొ% భారతదేశానికి వ్యతిరేకిగా.. చైనాకు అనుకూలంగా ఉన్న బంగ్లా ఆర్మీ చీఫ్, జనరల్ వాకర్-ఉజ్-జమాన్ ఆదేశాలమేరకే మహ్మద్ యూనస్ ప్రభుత్వం నడుస్తుందనే వాదన గట్టిగా ఉంది. అందుకే, భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్, పాకిస్తాన్‌కు దగ్గరౌతుందని నిపుణులు కూడా భావిస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
12 డిసెంబర్ 2024



## ఆన్‌లైన్‌లో భద్రాద్రి ముక్కోటి దర్శన టికెట్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో 31 నుంచి నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 10న వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి ఉత్తరద్వార దర్శనానికి టికెట్లను బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో విక్రయించనున్నారు. భక్తులు వెబ్‌సైట్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చని భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి తెలిపారు. తెలిపారు. రూ.2వేలు, రూ.1,000, రూ.500, రూ.250 విలువ గల సెక్టార్ టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఉత్తరద్వార దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో కొన్ని భక్తులు ఈ నెల 25 నుంచి జనవరి 10వ తేదీ తెల్లవారుజామున 5గంటల వరకు తానీషా కల్యాణ మండపం కార్యాలయంలో ఐడెంటి టికెట్లను పొందవచ్చునని ఈవో రమాదేవి సూచించారు. అలాగే, ఆలయంలో ప్రత్యక్షంగా స్వామివారిని ఉత్తరద్వార దర్శనం చేసుకోవడానికి వీలు కాని భక్తులు ఆన్‌లైన్ వీక్షించేలా దేవస్థానం టికెట్లను అందుబాటులోకి తెచ్చింది. ఇదే వెబ్‌సైట్ ద్వారా రూ.2వేలు, రూ.1,000 టికెట్లను బుధవారం



ఉదయం 11గంటల నుంచి బుక్ చేసుకోవచ్చని రమాదేవి తెలిపారు.

## పాఠ్యపుస్తకాలలో "జయ జయహే తెలంగాణ" గీతం

● వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు ● రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 'జయ జయహే తెలంగాణ' ఇక పాఠ్యపుస్తకాల్లో! తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించే పాఠశాల పాఠ్య పుస్తకాల్లో ఈసారి రాష్ట్ర గేయాన్ని చేర్చాలని నిర్ణయించింది. వచ్చే విద్య సంవత్సరాని(2025–26) ఒకటో నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాల ముద్రణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో విద్యాశాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గీతాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీం తో రాష్ట్ర గేయాన్ని పాఠ్య పుస్తకాల్లో చేరుస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి చెప్పారు.



# అప్పటి వరకు అరెస్టు వద్దు

### పోలీసుల నోటీసులపై హైకోర్టు కీలక ఆదేశాలు

తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: సినీ నటుడు మోహన్‌బాబుకు బిగ్ రిలీఫ్ లభించింది. తనపై నమోదైన కేసులకు సంబంధించి విచారణకు హాజరుకావాలని పోలీసులు మోహన్‌బాబుకు నోటీసులు జారీచేశారు. పోలీసుల నోటీసులపై మోహన్‌బాబు తనకు విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేయగా.. విచారణ జరిపిన జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం పోలీసుల ముందు విచారణ నుంచి మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే కుటుంబంలో తలెత్తిన వివాదంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మోహన్‌బాబుకు న్యాయస్థానంలో ఉపశమనం లభించింది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలోల కోర్టు పోలీసుల ముందు హాజరు నుంచి తాత్కాలికంగా మినహాయింపు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, ఈ పరిస్థితుల్లో పోలీసుల విచారణకు హాజరుకాలేనని మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు మోహన్‌బాబుకు పోలీసులు జారీచేసిన నోటీసులపై స్టే విధించింది. రెండు పరస్పర ఫిర్యాదులకు సంబంధించిన కేసులు కాకుండా.. మోహన్‌బాబుపై మరో కేసు నమోదైందని పోలీసులు తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. జర్నలిస్టుపై దాడిచేసిన ఘటనపై మోహన్‌బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని కోర్టుకు తెలిపారు. నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారని తెలిపారు. మరోవైపు మోహన్‌బాబు ఇంటి దగ్గర పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని మోహన్‌బాబు తరపు న్యాయవాది నగేష్ కోర్టును కోరారు. పోలీస్ పికెట్ ఏర్పాటుచేయడం సాధ్యం కాదని పోలీసులు కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో ప్రతి రెండు గంటలకు ఓసారి మోహన్‌బాబు ఇంటి వద్ద పరిస్థితిని సమీక్షించాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీచేసింది. మోహన్‌బాబు తన కుమారుడు మనోజ్ మధ్య తలెత్తిన వివాదం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుల వరకు వెళ్లింది. దీంతో మనోజ్, మోహన్‌బాబు పరస్పరం ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో విచారణ కోసం పోలీసులు మోహన్‌బాబు, మనోజ్‌కు వేర్వేరుగా నోటీసులు జారీచేశారు. మనోజ్ విచారణకు వెళ్లగా మోహన్‌బాబు మాత్రం వెళ్లలేదు. ఆరోగ్య పరిస్థితి బాగోలేదని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం అడ్మిట్ అయ్యారు. దీంతో మోహన్‌బాబు తనకు విచారణ నుంచి మినహాయింపు కావాలని కోర్టును ఆశ్రయించగా ఉపశమనం లభించింది. మరోవైపు మంగళవారం ఓ జర్నలిస్ట్‌పై మోహన్‌బాబు దాడిచేయడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై కూడా ఓ కేసు నమోదైంది. తాజాగా కోర్టు పోలీసులు జారీచేసిన నోటీసులపై స్టే విధించడంతో మోహన్‌బాబుకు కొంతమేరకు ఊరట లభించినట్లైంది.

## ధార్మిక ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలి

● ఏపీ సీఎం చంద్రబాబును కోరిన పెరిక సురేష్?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక ప్రచారాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని ఏపీసీఎం చంద్రబాబు నాయుడును కోరినట్లు నమోవందే గోమాతరం ఆల్ ఇండియా ప్రెసిడెంట్? పెరిక సురేశ్? తెలిపారు. అమరావతిలో ఏపీ సీఎం చంద్రబాబును కలిసి తిరుమలలో చేపడుతున్న కార్యక్రమాల పట్ల హర్షం వెలిబుచ్చారు. ధార్మికభావం కలిగి స్వచ్ఛందంగా శ్రీవారిని సేవించేందుకు వచ్చే వారికి సేవచేసుకునే అవకాశాలు కల్పించాలన్నారు. స్వచ్ఛందంగా విరాళంగా తన వంతుగా స్వామివారికి తిరుమలలో పది కాటేజీలను నూతనంగా నిర్మించినట్లు తెలిపారు. గత కొన్నేళ్లులుగా నిలిచిపోయిన ధార్మిక కార్యక్రమాలను తిరిగి పునరుద్దరించాలని కోరారు. భక్తుల నుంచి వచ్చే విరాళాలను హిందువులకే ఖర్చు చేయాలని కోరారు. అన్యమత ప్రచారాలను జరగకుండా చర్యలుచేపట్టాలన్నారు. తిరుమలలో వేంకటేశ్వర స్వామిని సందర్శించే భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల పెరిక సురేష్? హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సురేష్? చంద్రబాబు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

## ఎన్టీఆర్ రూ.100 స్మారక నాణెం విడుదల అభినందనీయం

● టిడిపి నేత వేజెండ్ల కిషోర్ బాబు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఎన్టీఆర్ సినీ వారసత్వానికి 75 వసంతాల వజ్రోత్సవం" జరుపుకుంటున్న సందర్భంగా ఈ సంవత్సరం కూడా భారత ప్రభుత్వ టంకశాల, హైదరాబాద్ అధికారులు "ఎన్టీఆర్ 100 రూపాయల స్మారక నాణేన్ని" విడుదల చేయడం అభినందనీయమని రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు విజన్ల కిషోర్ బాబు అన్నారు. ఎన్టీఆర్ జ్ఞాపకం మరో దఫా అందుబాటులోకి తీసుకువచ్చారు అని తెలుపుటకు హర్షనీయమని అన్నారు. గతంలో వందలాది స్మారక నాణేలను మన 'కూకట్ పల్లి' పరిసర ప్రాంతాల అభిమానుల కోరిక మేరకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమరి సౌకర్యార్థం, పెద్దలకు, సోదర సోదరీమణులకు "ఎన్టీఆర్ స్మారక నాణెం –చెక్క పెట్టెతో" అందుబాటులో ఏర్పాటు చేసే అవకాశం నాకు దక్కింది అని తెలుపుటకు సంతోషిస్తున్నట్లు, అభిరుచి కలవారు ఈ అవకాశాన్ని ముందుగా నమోదు చేసుకుని చరిత్రలో నిలిచిపోయే అన్న "నందమూరి తారక రామారావు" స్మారక నాణేన్ని పొందగలరని తెలిపారు.

# ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన

● కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుంది
● శ్రీ ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని మతాల ప్రజల మనోభావాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణ రాష్ట్ర గంగా జమున సంస్కృతి మరింతగా పరిఢవిల్లేలా పాలన చేపడుతున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. బుధవారం ఉదయం సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి సురేఖను దేవాలయ నిర్వాహకులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంత్రిగారికి పసుపు,కుంకుమ, చీరెలతో వాయనమిచ్చి తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నమ్మకాలు, మనోభావాలను గౌరవిస్తూ ఇచ్చిన మాటకు కట్టుబడి ధ్వంసమైన ముత్యాలమ్మ విగ్రహ స్థానంలో త్వరిత కాలంలోనే 250 కిలోల పంచలోహాలతో నూతన విగ్రహాన్ని ప్రతిష్టించిందని అన్నారు. దేవాలయంలో కూడా నవీకరణ పనులు చేపట్టి, వైభవోపేతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో స్థానిక ప్రజలు, భక్తులు ఎంతో సంయమనంతో వ్యవహరించి, విగ్రహ పునఃప్రతిష్టకు ఎంతో సహకరించారని ప్రశంసించారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టిన విషయాన్ని మంత్రి సురేఖ ఈసందర్భంగా గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయత్వంలో మినీ ఇండియాగా అన్ని మతాలు, సంస్కృతుల సమ్మేళనంతో వర్ధిల్లుతున్న హైదరాబాద్ ప్రతిష్ట మరింత పెంచేలా కార్యాచరణను అమలుచేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని మతాల ప్రజల విశ్వాసాలు, సంస్కృతి



సాంప్రదాయాలు, మనోభావాలకు ప్రాధాన్యతనిస్తున్నది మంత్రి స్పష్టం చేశారు. ప్రజల బాధలు, భయాలు తొలగాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా ముత్యాలమ్మ తల్లి దీవించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్ కోట నీలిమ, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# రింగ్ రోడ్డు పనులపై సర్కార్ ఫోకస్?

● భూసేకరణకు రైతులు ససేమిరా ● రీజినల్ రింగురోడ్డు భూ సేకరణకు రైతులతో సమావేశాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్? ఔటర్ రింగు రోడ్డు )కు 40 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణం చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు ను ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించారు. ఉత్తర భాగం సుమారు 158 కిలోమీటర్లు కాగా, దక్షిణ భాగం 182 కిలోమీటర్లు నిర్మించనున్నారు. సుమారు రూ.17వేల కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఆరు వరసల మార్గం నిర్మిస్తున్నారు. ముందుగా ఫోర్?వే నిర్మాణం ఆ తర్వాత మరో రెండు వరుసల్లో రోడ్డు నిర్మించనున్నారు. ఈ రహదారిపై గంటకు 15 వేల వాహనాల రాకపోకలకు అవకాశం ఉన్నట్లు అధికారుల అంచనా, హైదరాబాద్ రీజినల్ రింగురోడ్డు నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు 158 కిలో మీటర్ల పరిధి కలిగిన ఉత్తర భాగంలో భూ సేకరణకు కసరత్తు ప్రారంభించింది.ఇందులో భాగంగా ఆయా గ్రామాల రైతులతో రెవెన్యూ అధికారులు వరుసగా సమావేశమై పరిహారం నిర్ణయం కోసం సంప్రదింపులు చేస్తున్నారు. మార్కెట్ విలువ ఆధారితంగా పరిహారం ఇస్తామని అధికారులు చెప్పుండగా రైతులు అంగీకరించడం లేదు. కాగా, త్వరగా భూసేకరణ చేపడితే నిర్మాణం పనులకు ఆటంకం ఉండదని భావిస్తున్న యంత్రాంగం వేగంగా పావులు కదుపుతోంది. ఇప్పటికే సర్వే పూర్తి చేసి భూ సేకరణకు సన్నాహాలు చేస్తున్నారు.

**జాతీయ రహదారులతో అనుసంధానం...**

రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం నిర్మాణానికి దాదాపు 4500 ఎకరాల వరకు సేకరించనున్నట్లు ప్రాథమిక అంచనా. ఇందులో ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో జగదేవపూర్, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి వయా కంది వరకు 110 కిలోమీటర్ల మేర విస్తరిస్తారు. రీజనలో రింగ్ రోడ్డు భువనగిరి వద్ద 163 నంబర్ హైవే, తూప్రాన్ వద్ద 44వ నంబర్ హైవే, సంగారెడ్డి వద్ద 161వ నంబర్ హైవేలతో అనుసంధానం అవుతుంది. సాగు భూములు మరోసారి ఆర్ఆర్ఆర్ పరిధిలో వస్తున్న భూములు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తోపాటు, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ రింగురోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నవే కాగా, తాజాగా మరోసారి భూసేకరణ చేస్తుండటంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యేలను ప్రజలకు దూరం చేస్తోంది

● గుత్తా సంచలన కామెంట్స్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎమ్మెల్యేలు ప్రజలకు దూరం అవ్వడానికి, ఎన్నికల్లో ఓడిపోవడానికి ప్రధాన కారణం పీఏలు, పీఆర్ఓలు అంటూ శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలతో ప్రజాప్రతినిధులను దూరం చేయడానికి మొదటి కారణం పీఏలు, పీఆర్ఓలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే కోసం ఎవరైనా ఫోన్ చేస్తే పీఏలు, పీఆర్ఓలు దురుసుగా మాట్లాడుతారన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతులతో ప్రజాప్రతినిధులకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచనలు చేశారు. బుధవారం ఎమ్‌సీహెచ్ఆర్‌డీలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు ప్రజలకు దూరం అవ్వడానికి, ఎన్నికల్లో ఓడిపోవడానికి ప్రధాన కారణం పీఏలు, పీఆర్ఓలు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలతో ప్రజాప్రతినిధులను దూరం చేయడానికి మొదటి కారణం పీఏలు, పీఆర్ఓలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే కోసం ఎవరైనా ఫోన్ చేస్తే పీఏలు, పీఆర్ఓలు దురుసుగా మాట్లాడుతారన్నారు. కాబట్టి ఎమ్మెల్యేలు ఫోన్లో అందరితో టచ్‌లో ఉండాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచనలు చేశారు. ప్రస్తుత రాజకీయాలను చూస్తే ఆవేదన కలుగుతోందన్నారు.ర గాలివాటం రాజకీయాలు మొదలయ్యాక కొత్త ఎమ్మెల్యేలే సభలోకి వస్తున్నారన్నారు. "మన ఫోన్లు మనమే ఎత్తుకోవడం అలవాటు చేసుకోవాలి. మన పీఏ, పీఆర్ఓలు కూడా ఫోన్లు వస్తే కసురుకుంటున్నారు. గన్ మెన్‌లతో కూడా ప్రజల్లో కొంత వ్యతిరేకత వస్తోంది. గెలవగానే పక్కకి వచ్చి చేరే వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. ఎన్నికలు కాస్ట్లీగా మారిపోయాయి. మేం సభాపతిగా ఉన్నా సభ ఎన్ని రోజులు నడపాలనే నిర్ణయం ప్రభుత్వానిది. ప్రభుత్వం ఎక్కువ రోజులు సభ నిర్వహించాలనుకుంటే ఎక్కువ రోజులు నడుస్తుంది" అంటూ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. చట్టాలను రూపొందించే హక్కు శాసన సభ్యులకు ఉంటుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే శిక్షణా తరగతుల్లో స్పీకర్ మాట్లాడుతూ.. గతంలో శాసనసభ సమావేశాలు ఉంటే సినిమా రిలీజ్ వాయిదా వేసుకునేవారన్నారు. ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తులు బాగా మాట్లాడి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఉత్తమ పార్లమెంటరీయన్ లెక్క ఉత్తమ శాసనసభ వ్యక్తి అవార్డు పరిశీలన చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ వెల్లడించారు.

## గంటా చక్రపాణి అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఘంటా చక్రపాణి ని బుధవారం విశ్వవిద్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కలిసి అభినందించారు. చక్రపాణిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్, కోశాధికారి యోగానంద్, హైదరాబాద్ నగర నాయకులు నవీన్ కుమార్ యారాలు ఉన్నారు.

## అస్తిత్వానికి ప్రాణ ప్రతిష్ట చేసిన రూపం నేటి తెలంగాణ తల్లి

● రచయిత అందెశ్రీ తెలంగాణ తల్లిపై పలు ఆసక్తికర కామెంట్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ తెలంగాణ తల్లి పై పలు ఆసక్తికర కామెంట్స్ చేసారు. గత పాలకులు అన్నట్లుగా అరుస్తున్నట్లుగా తెలంగాణ తల్లి లేదని, అస్తిత్వానికి ప్రాణ ప్రతిష్ట చేసిన రూపం నేటి తెలంగాణ తల్లి రూపం అని ఆయన వాపోయారు. బతుకమ్మ దేవత, ఆ దేవతను, మరో దేవత నెత్తిన కిరీటం పెట్టుకుంటుందా..? మానవ రూపంలో కిరీటం సరైనది కాదని తెలిపారు. దేవత రూపంకు కిరీటం పెడతారని, అమ్మ రూపానికి కిరీటం ఉంటుందా..? అని ఆయన ప్రశ్నించారు. దేవత రూపం గుడిలో పెట్టి పూజించుకోవాలి.. అమ్మ రూపాన్ని గుండెల్లో పెట్టి ఆరాధించాలని, ఈ భూమిపైన ఏదైనా తల్లి



అయితే కిరీటంతో పెట్టుకొని వస్తుందా అని ఆయన భావనను వ్యక్త పరిచారు. అమ్మకు ప్రతిరూపం మానవ దేహాలకు ప్రతిరూపంగా ప్రతి తెలంగాణ నాలుగు కోట్ల మంది గుండెల్లో పెట్టుకునే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశారని, కిరీటాలు దేవతలు పెట్టుకుంటారు.. తల్లికి పట్టాభిషేకం, మన అమ్మ రూపానికి పట్టాభిషేకం జరిగిందని, ఆ విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేశారని ఆయన అన్నారు. అద్భుతం జరిగిందని.. అమ్మవారి వద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్న అని అన్నారు.

### మోహన్ బాబు ఆరోగ్యంపై
# హెల్త్ బులెటిన్ విడుదల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మోహన్ బాబు ఎక్కువ యాంగ్జైటీతో ఉన్నారని.. ఈ నేపథ్యంలో ఆయన బాగా కుంగి పోయి ఉన్నారని కాంటినెంటల్ హాస్పటల్ చైర్మన్ తెలిపారు. ఆయన ఎడమ కంటి కింద గాయం ఉందన్నారు. అయితే గుండె పరిసర ప్రాంతమంతా బాగానే ఉందని తెలిపారు. అనారోగ్యంతో గత రాత్రంతా ఆయనకు నిద్ర లేదని చెప్పారు. టాలీవుడ్ ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు ఆరోగ్యంపై కాంటినెంటల్ హాస్పటల్ చైర్మన్ గురు ఎన్ రెడ్డి బుధవారం ఉదయం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో కాంటినెంటల్ హాస్పటల్‌కు మోహన్ బాబు వచ్చినప్పుడు తీవ్ర ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారని తెలిపారు. ఆయనకు రక్త పోటీ సైతం చాలా తీవ్రంగా ఉందన్నారు. ఆ సమయంలో 200కి పైగా బీపీ ఆయనకు ఉందని.. నేడు కూడా ఇంకా బీపీ అలాగే ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆయన తీవ్ర మెడ నొప్పితో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఎక్కువ యాంగ్జైటీతో ఉన్నారని.. ఈ నేపథ్యంలో ఆయన బాగా కుంగి పోయి ఉన్నారని ఆసుపత్రి చైర్మన్ వివరించారు. ఆయన ఎడమ కంటి కింద గాయం ఉందన్నారు.

అయితే గుండె పరిసర ప్రాంతమంతా బాగానే ఉందని తెలిపారు. అనారోగ్యంతో గత రాత్రంతా ఆయనకు నిద్ర లేదని చెప్పారు. ఇక గతంలో ఆయనకు శస్త్ర చికిత్సలు జరిగాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యం ఆయన వేరే మెడిసిన్ తీసుకుంటున్నారని కాంటినెంటల్ హాస్పటల్ చైర్మన్ గురు ఎన్ రెడ్డి వివరించారు. మొత్తం మీద ఆయన ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం నిలకడగా లేదన్నారు. ఆయన శరీరంలో అంతర్గతంగా గాయాలున్నట్లు గుర్తించామని తెలిపారు. సిటీ స్కాన్ తీశామని వివరించారు. డిశ్చార్జ్ చేసేందుకు రెండు రోజులు పట్టే అవకాశముందన్నారు. అయితే మోహన్ బాబు కోలుకోవడానికి మరింత సమయం పడుతుందని చైర్మన్ గురు ఎన్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం మోహన్ బాబుకు అత్యవసర సేవా విభాగంలో ఉంచి వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కార్డియాలజిస్టులు, న్యూరాలజిస్టులు, ప్లాస్టిక్ సర్జన్లతోపాటు ఇతర వైద్య నిపుణుల బృందం మోహన్ బాబు ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తుందని ఆసుపత్రి చైర్మన్ గురు ఎన్ రెడ్డి వివరించారు. మోహన్ బాబు ఆరోగ్య పరిస్థితిపై మరోసారి హెల్త్ బులెటిన్ విడుదల చేస్తామని ప్రకటించారు.




● బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు. డిసెంబరు 9తో కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలు, విజయోత్సవాల అలజడి పూర్తయింది. ఆ తర్వాత ఒక్కరోజు అసెంబ్లీ సమావేశాలతో ముఖ్యమంత్రి, మంత్రులు, ఆ పార్టీ నాయకులు రెస్ట్ తీసుకుంటున్నరు. కాని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బాకీపడ్డ పైసలపై స్పష్టతనివ్వలేదు.ఎన్నికలకు ముందు 100 రోజుల టార్గెట్ పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తయారుచేసుకుందన్నారు. హామీల అమలును విస్మరించి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. దీనిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందన్నారు. కాంగ్రెస్ 6 అబద్ధాలు.. 66 మోసాలు.. 24/7 దగాను ప్రజలకు తెలిపేలా, ప్రజల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టాం అని తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు నెలనెలా రూ. 2500 ఇస్తమన్నరు. ఇప్పటివరకు ప్రతి మహిళలకు మొత్తం రూ. 30 వేల చొప్పున ఇవ్వాల్సి ఉంది. వృద్ధులకు రూ. 2 వేల నుంచి 4 వేలకు పెంచుతమని హామీ ఇచ్చింది. ఇప్పుడు ప్రతి వృద్ధుడికి రూ. 24 వేలు బాకీ పడింది.అర్హత గలిగిన ప్రతి యువకుడికి రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తమన్నరు. ఈ లెక్కన ప్రతి యువకుడికి 48 వేల రూపాయలు బాకీ పడింది. కౌలు రైతులకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున బాకీ పడింది. ఏడాదికి వ్యవసాయ కూలీలకు రేవంత్ రెడ్డి సర్కారు రూ. 12 వేలు.. ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ. 12 వేల చొప్పున కాంగ్రెస్ సర్కారు బాకీ పడింది.కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం రైతుభరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు. అసలు కౌలు రైతులు, రైతు కూలీలను, హక్కుదారులను గుర్తించిన పాపానపోలేదు. తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరులకు నెలకు రూ. 25000 ఇస్తామని వాగ్దానం చేసింది. ఈ లెక్కన రూ. 3 లక్షల చొప్పున అమరవీరుల కుటుంబాలకు బాకీ పడింది. రాష్ట్రంలో పెళ్లి కుమార్తెకు ఇందిరమ్మ కానుకగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని నమ్మబలికారు. ప్రతి ఆడపడచుకు సుమారు. 70 వేల చొప్పున బాకీ పడింది. ముఖ్యంగా 18 సంవత్సరాలు పైబడి, చదువుకునే ప్రతి యువతికి ఉచితంగా స్కూటీలు అందజేస్తామని హామీ ఇచ్చారు. చదువుకునే ప్రతి యువతికి రూ. 90 వేల చొప్పున ఇవ్వాల్సి ఉంది. రేషన్ డీలర్లందరికీ రూ. 5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తామని చెప్పారు. అంటే.. 60 వేల చొప్పున ప్రతి డీలర్ కు కాంగ్రెస్ పార్టీ బాకీపడింది. దివ్యాంగులకు నెలసరి పెన్షన్ రూ. 6 వేలకు పెంచుతామని చెప్పారు. అంటే.. దివ్యాంగులకు రూ. 72 వేలు బాకీపడింది. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపితే ఆశావర్కర్లపై పోలీసుల జులుం చూపించారు. మహిళల పట్ల దారుణంగా ప్రవర్తించి అవమానపర్చడం సిగ్గుచేటు. ఇలా.. అన్ని వర్గాల ప్రజలను దగా చేసిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారే.రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచింది. కాని అధికారంలోకి వచ్చాక మద్యం అమ్మకాలు పెంచాలంటూ టార్గెట్లు పెట్టి ప్రోత్సాహకాలు ఇస్తున్న సిగ్గుమాలిన ప్రభుత్వమిది. ప్రతి మద్యం సీసాపై అదనంగా డబ్బులు వసూలు చేసుకునేలా బెల్ట్ షాపులకు అధికారికంగా ముద్రవేసి మరీ ప్రోత్సహిస్తున్నదన్నారు.కాంగ్రెస్ విజయోత్సవాలు ముగిసిన తెల్లవారే తాండూరు గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కాంగ్రెస్ సర్కారు కేవలం ఆడంబరాలతో కాలం వెళ్లదీస్తున్నది. అధికారిక వ్యవస్థలపై పట్టు కోల్పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు ఆలోచన చేస్తున్నమని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. కాని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుపర్చే ఆలోచన చేయకుండా వందకోట్లకు పైగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నది మానవత్వం లేని కాంగ్రెస్ సర్కార్. ప్రభుత్వ పథకాలకు డబ్బుల్లేవని చెబుతూనే, కమీషన్లకు ఆశపడి బడా కాంట్రాక్టర్లకు, సంస్థలకు మాత్రం బిల్లులు చెల్లిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాలకు ఎంత ఖర్చు చేశారనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయడం లేదు. కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు చేసిన ఖర్చు వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం.. ప్రజలకు బాకీపడిన డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ గారు, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల్లా జుట్టుతో వస్తే గుంజీలు తప్పవు

● జస్టిస్ మంద మురళి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: న్యాయస్థానానికి గుండాల్లా జుట్టుతో వస్తే 10 గుంజీలు తప్పవని జస్టిస్ మంద మురళి తెలిపారు. భారతీయ న్యాయ వ్యవస్థను అందరూ గౌరవిం చాలని సూచించారు. ఈ మేరకు జస్టిస్ మంద మురళి మీడియాతో మాట్లాడారు. 10వ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నాంపల్లి కోర్టులో సిటీ పోలీస్ యాక్ట్ నేరాలపై విచా రణ జరిపి, తీర్పులను వెల్లడిస్తున్నట్లు తెలిపారు. వాహన దారులు తమ వాహనాల నెంబర్ల ను పోలీస్ వారికి కనిపించకుండా నెంబర్లను తప్పించడం, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడటం, పేకాట, తదితర కేసులపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బోరబండ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన ఒక కేసులో శిక్షను అనుభవించే మహ్మద్ అఫ్జల్ అనే వ్యక్తి న్యాయమూర్తి జస్టిస్ మంద మురళి ఎదుట హాజరు కాగా..నిందితుని జుట్టును చూసి న్యాయమూర్తి అతనిని పది గుంజీలు తీయమని తీర్పు చెప్పారు. ఇలాంటి వ్యక్తుల వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయని, అందుకోసమే చట్టపరమైన చర్య లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి చట్టాన్ని గౌరవించాలని, నేరాలకు పాల్పడే వారి కి చట్టపరమైన శిక్షలు తప్పవని న్యాయమూర్తి జస్టిస్ మంద మురళి స్పష్టం చేశారు.

# ప్రపంచం వేడెక్కుతోంది


● రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
● ప్రతికూల వాతావరణ పరిస్థితులే కారణం
● కరువు కాటకాలు, వరదలతో అల్లాడుతున్న మానవాళి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అత్యంత అధిక ఉష్ణోగ్రత కలిగిన సంవత్సరంగా 2024 రికార్డు సృష్టించబోతోంది. వచ్చే సంవత్సరం ప్రారంభంలో ప్రపంచ దేశాల్లో ఉష్ణోగ్రతలు పెరగబోతున్నాయి. ఆందోళన కలిగించే ఈ అంచనాలను యూరోపియన్ యూనియన్‌కు చెందిన కాపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ (సీ3ఎస్) అందజేసింది. తీవ్రమైన కరువు కాటకాలు, వరదలు, వడగాల్పులతో వివిధ దేశాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో సీ3ఎస్ ఈ అంచనాలు వేసింది. ఈ ఏడాది జనవరి–నవంబర్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు 1.5 సెల్సియస్ డిగ్రీలు పెరిగాయి. గత సంవత్సరం అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు ఆ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. నవంబరులో కూడా వాతావరణం వేడిగా ఉన్నదని సీ3ఎస్ తెలిపింది. అసాధారణ ఉష్ణోగ్రతలకు ఇది ఉదాహరణ. ఇటలీ, దక్షిణ అమెరికాలో కరువు విలయతాండవం చేసింది.

నేపాల్, సూడాన్‌తో పాటు యూరప్‌లోని కొన్ని ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మెక్సికో, మాలీ, సౌదీ అరేబియాలోని కొన్ని చోట్ల వీచిన తీవ్రమైన వడగాల్పులు వేలాది మందిని బలి తీసుకున్నాయి. అమెరికా, ఫిలిప్పీన్స్‌లో సంభవించిన తుపానులు విధ్వంసాన్ని సృష్టించాయి. మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల కారణంగానే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయి. కార్బన్ ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావాలని ప్రపంచ దేశాలు ప్రతినబూనినప్పటికీ ఈ ఏడాది సీఓ2 ఉద్గారాలు రికార్డు స్థాయికి చేరే అవకాశం ఉంది. భవిష్యత్తులో సంభవించే వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరమని నిపుణులు సూచించారు. లా నినా వృద్ధి చెందితే ఈ ఏడాది



కంటే వచ్చే సంవత్సరం వాతావరణం కొంత చల్లగా ఉండవచ్చునని, అయితే ఇప్పటికీ ప్రమాదకరమైన వడగాల్పులు, తీవ్ర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉన్నామని లండన్‌లోని ఇంపెరియల్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు ఫ్రెడ్రిక్ ఒట్టో హెచ్చరించారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు బాకు ఇటీవల జరిపిన చర్చల సందర్భంగా 300 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. అయితే పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఇది ఏ మాత్రం సరిపోదని పేద దేశాలు పెదవి విరిచాయి..



# 2040 నాటికి చంద్రునిపై భారతీయులు

## 2035 నాటికి భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు

**చంద్రుడిపైకి మానవుడిని పంపించడమే లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో.. తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే చంద్రయాన్ 1, చంద్రయాన్ 2, చంద్రయాన్ 3 ప్రయోగాలను చేపట్టింది. ఈ ప్రయోగాల్లో సాధించిన విజయాలు.. తగిలిన ఎదురుదెబ్బలతో భవిష్యత్లో మరిన్ని ప్రయోగాలకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే త్వరలోనే గగన్యాన్ ప్రయోగాన్ని నింగిలోకి పంపనుంది. ఆ తర్వాత వ్యోమగామిని జాబిల్లిపైకి విజయవంతంగా పంపించాలని సంకల్పించింది 2040 నాటికి చంద్రునిపైకి తొలిసారిగా భారత వ్యోమగాములను పంపేందుకు ఇస్రో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

## ప్రధాని ఆదేశాలు

, ప్రధాని మోడీ 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష స్టేషన్' (భారతీయ అంతరిక్ష కేంద్రం) ఏర్పాటుపై దృష్టి పెట్టాలని అంతరిక్ష శాఖను ఆదేశించారు. ఈ దూరదృష్టి లక్ష్యం అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం ఒక ముఖ్యమైన ఆటగాడిగా మారాలనే ఉద్దేశాన్ని హైలైట్ చేస్తుంది. వీనస్, మార్స్కు సంబంధించిన మిషన్లపై పనిచేయాలని శాస్త్రవేత్తలకు సూచించరు. ఈ క్రమంలోనే భవిష్యత్లో ఇస్రో ఖ్యాతి మరింత ఉన్నత శిఖరాలకు చేరగలదని ధీమా వ్యక్తం చేశారు.



భారతదేశ అంతరిక్ష కార్యక్రమం 2040 నాటికి చంద్రునిపైకి వ్యోమగామిని పంపడం మరియు 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని నెలకొల్పడం వంటి ప్రతిష్టాత్మక లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. ఈ ప్రతిష్టాత్మక ఆదేశాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూపొందించారు, ఇది గణనీయమైన పురోగతిని సూచిస్తుంది.అంతరిక్ష పరిశోధనలో భారతదేశ ప్రయాణం ఇటీవలి సంవత్స రాలలో గణనీయమైన ఊపందుకుంది. ఈసంవత్సరం ప్రారంభంలో, దేశం దాని చంద్ర యాన్ 3 మిషన్తో చరిత్ర సృష్టించింది, చంద్ర దక్షిణ ధ్రువం దగ్గర సాఫ్ట్ ల్యాండింగ్ సాధించింది. ప్రజ్ఞాన్ రోవర్ను మోసుకెళ్లే విక్రమ్ ల్యాండర్ విజయవంతమైన ల్యాండింగ్ భారతదేశం యొక్క అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలను ప్రదర్శించింది.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ద్వారా భారతదేశం యొక్క మొట్టమొదటి అంతరిక్ష ఆధారిత సౌర మిషన్ ఆదిత్య L1 ప్రారంభించడం మరొక ముఖ్యమైన మైలురాయి. భూమి నుండి దాదాపు 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ మిషన్ అంతరిక్ష ఆధారిత అబ్జర్వేటరీ-క్లాస్ సోలార్ మిషన్లో భారతదేశం యొక్క ప్రవేశాన్ని సూచిస్తుంది. రాబోయే నాలుగు సంవత్స రాలలో, ఆదిత్య %ూ%1 సూర్యుని బాహ్య వాతావరణాన్ని అధ్యయనం చేయడంపై దృష్టి పెడుతుంది, ఈ ఖగోళ శరీరంపై మన అవగాహనకు తోడ్పడుతుంది.400 కిలోమీటర్ల కక్ష్యలోకి మానవ సిబ్బందిని పంపించి, వారిని సురక్షితంగా తిరిగి భారత జలాల్లోకి తీసుకురావడానికి ఉద్దేశించిన గగన్యాన్ ప్రాజెక్ట్ను కూడా ఇస్రో చురుకుగా పని చేస్తోంది. మిషన్లోని కీలకమైన పరీక్ష త్వరలో జరగనుంది, ఆ తర్వాత అంతరిక్షంలోకి రోబోట్ను మోసుకెళ్లే టెస్ట్ ఫ్లైట్. మానవ అంతరిక్షయానంలో భారతదేశం యొక్క ఆకాంక్షలను సాకారం చేయడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తూ, 2024 చివరిలోపు చివరి మానవ సహిత మిషన్ జరగనుంది.భారతదేశం 2035 నాటికి సొంతంగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకోనుందని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. 2040 నాటికి చంద్రునిపై భారతీ-యులు కాలుమోపే అవకాశం ఉందన్నారు. గత పదేళ్లలో భారత అంతరిక్ష రంగం ఎంతో వేగంగా పురోగమించిందని, ఐరోపా ఉపగ్రహాలను నింగిలోకి పంపడం ద్వారా 260 మిలియన్ యూరోలను మన దేశం ఆర్జించినట్లు ఆయన తెలిపారు.

**త్వరలోనే సొంత అంతరిక్ష కేంద్రం :** అంతరిక్ష రంగంలో ఎన్నో ఘన విజయాలు సాధించిన భారత్ ఇప్పుడు సొంతంగా అంతరిక్ష కేంద్రం నిర్మించుకునే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. 2035 కల్లా భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని సిద్ధం చేసుకోనుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష మంత్రిత్వశాఖలు ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలపై విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్ర గగన్యాన్ మిషన్కు సంబంధించిన విషయాలను సైతం జితేంద్ర సింగ్ వెల్లడించారు. 2025 చివరికి లేదా 2026 ప్రారంభంలో మొదటి భారతీయ వ్యోమగామి గగన్యాన్ . 1969లో ఇస్రోను ఏర్పాటు చేశారు. అదే ఏడాది అమెరికా చంద్రునిపై కాలు మోపింది. కానీ చంద్రుని దక్షిణ ధ్రువం వద్దకు అందరికంటే ముందు మనమే వెళ్లాం. అంత వేగంగా మన అంతరిక్ష రంగం పురోగమిస్తోంది. ఐరోపా ఉపగ్రహాలను నింగిలోకి పంపడం ద్వారా భారత్కు భారీ ఆదాయం లభిస్తోంది. ఇప్పటి వరకు 292 మిలియన్ యూరోలు భారత్కు లభించాయి. వాటిలో 260 మిలియన్ యూరోలు గత పదేళ్లలోనే భారత్కు వచ్చాయి."

**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం :** ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని 1998లో ఏర్పాటు చేశారు. అందులో అమెరికా, రష్యా, జపాన్, కెనడా భాగస్వాములుగా ఉన్నాయి. చైనా మాత్రం ఇప్పటికే సొంతంగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకుంది. 2035 నాటికి భారత్ కూడా ఆ జాబితాలో చేరనుందిఒక భారతీయుడు పదిహేనేళ్ల తర్వాత, 2040లో చంద్రుని ఉపరితలంపై దిగుతాడని, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఎర్త్ సైన్సెస్ శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్) డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు.

### అంతరిక్ష పరిశోధనలో భారతదేశం

అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన గణనీయమైన విజయాలను ప్రతిబింబించారు. దేశం యొక్క ప్రతిష్టాత్మక భవిష్యత్తు లక్ష్యాలను. చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 చారిత్రక ల్యాండింగ్ను హైలైట్ చేశారు. ఈ మైలురాయి భారతదేశాన్ని అంతరిక్ష పరిశోధనలో అగ్రగామిగా నిలబెట్టింది. చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్కు 'శివశక్తి పాయింట్' అని పేరు పెట్టి, 2023 ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామని ఈవెంట్ దీ: ఎ ం , "చంద్రుని తాకే టప్పుడు జీవితాలను తాకడం: భారత దేశం యొక్క స్పేస్ సాగా," గత 6 దశాబ్దాలుగా అంతరిక్షంలో భారతదేశం సాధిం చిన పురోగతిని నొక్కి చెప్పింది,

## మానవ సహిత డీప్ ఓషన్ మిషన్


భారత్ చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్ మిషన్ సముద్రయాన్లో భాగంగా మత్స్య-6000 జలాంతర్గామిని రూపొందిస్తున్నట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. ఈ జలాంతర్గామిలో ముగ్గురు కూర్చొని సముద్రంలో 6 కి.మీ గరిష్ఠ లోతు వరకు చేరుకోవచ్చని, దీని వల్ల సముద్ర వనరులు, జీవ వైవిధ్యాన్ని అధ్యయనం చేయొచ్చని తెలిపారు. సముద్రగర్భ అన్వేషణలో తోడ్పడే మానవ సహిత జలాంతర్గామి ఇదేనని చెప్పారు. ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ అభివృద్ధి చేసిందన్నారు. ఇది ప్రారంభమైతే భారతదేశ మొట్టమొదటి మానవ సహిత సముద్ర అన్వేషణ మిషన్గా దీనికి గుర్తింపు దక్కనుందని ఆయన పేర్కొన్నారు.



ఇందులో మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆస్ట్రోశాట్, చంద్రయాన్-2 మరియు చంద్రయాన్-3 వంటి మిషన్లు ఉన్నాయి. భారతదేశం యొక్క అంతరిక్ష ప్రయాణాన్ని 1969లో ప్రారంభించినప్పటి నుండి గ చంద్రుని యొక్క దక్షిణ ధృవం మీద అడుగుపెట్టిన మొదటి దేశంగా భారతదేశానికి దారితీసిన వారి అంకితభావానికి 2014 నుండి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం యొక్క అంతరిక్ష యాత్రలను వేగవంతం చేయడం మరియు శాస్త్రీయ సమాజం యొక్క సామర్థ్యాన్ని అన్లాక్ చేయడం కోసం ఆయన ఘనత పొందారు. ప్రైవేట్ భాగస్వామ్యానికి రంగాన్ని ప్రారంభించిన తరువాత, ఇప్పుడు దాదాపు 300 స్పేస్ స్టార్టప్ల వేగవంతమైన వృద్ధిని కూడాఆయన గుర్తించారు. వచ్చే దశాబ్ద కాలంలోభారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 8 బిలియన్ డాలర్ల నుంచి 44 బిలియన్ డాలర్ల కు పెరుగుతుందని ఆర్థిక మంత్రి అంచనా వేయడం ఈ ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. 2035 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్ ని ప్రారంభించడం మరియు 2040 నాటికి భారతీయ వ్యోమగాములను చంద్రునిపైకి దింపడం వంటి స్పేస్ విజన్ 2047 గురించి ఆయన వివరించారు. కార్యకలాపాలు మరియు మరింత చంద్ర అన్వేషణ.

**సత్య ఎంవీఎస్**
**హైదరాబాద్**








## ఈ ఏడాది గూగుల్‌లో అత్యధికంగా శోధించిన అథ్లెట్ లిస్టులో హార్దిక్

2024లో గూగుల్లో అత్యధికంగా సెర్చ్ చేసిన అథ్లెట్ లిస్టులో భారత స్టార్ క్రికెటర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నిలిచాడు. అతనితో పాటు శశాంక్ సింగ్ కూడా నిలిచడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2024లో గూగుల్లో అత్యధికంగా సెర్చ్ చేసిన అథ్లెట్ లిస్టులో మొదటి స్థానంలో అల్జీరియన్ ప్రొఫెషనల్ బాక్సర్ ఇమాన్ ఖేలీఫ్ నిలిచాడు. హార్దిక్ పాండ్యా, శశాంక్ సింగ్ లు విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోనీ, ఇంకా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వంటి అనుభవజ్ఞులను కూడా ఈ లిస్టులో స్థానాన్ని సంపాదించుకున్నారు. హార్దిక్ పాండ్యా ఈ ఏడాది చాలా విషయాల్లో వార్తల్లో నిలిచాడు. విడాకుల నుంచి టీ-20 వరల్డ్ కప్ గెలవడం వరకు అతడిని గూగుల్లో సెర్చ్ చేశారు. ఫలితంగా ఈ ఏడాది అత్యధికంగా శోధించిన భారత క్రికెటర్‌గా నిలిచాడు. ఈ ఏడాది పాండ్యా వార్తల్లోకి రావడానికి గల ప్రత్యేక కారణాల గురించి చూస్తే..హార్దిక్ పాండ్యా కొన్నాళ్ల పాటు ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ తరవున ఆడాడు. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ అతడిని కెప్టెన్‌గా చేసింది. ఈ జట్టుతో రెండేళ్లు గడిపిన తర్వాత మళ్లీ ముంబై ఇండియన్స్కు తిరిగి వచ్చాడు. అయితే రోహిత్ శర్మ స్థానంలో అతడిని కెప్టెన్‌గా నియమించారు. ఈ నిర్ణయం ముంబై ఇండియన్స్ అభిమానులకు నచ్చలేదు. మొత్తం ఐపీఎల్ 2024 సమయంలో ప్రేక్షకులు హార్దిక్ను తీవ్రంగా ట్రోల్ చేశారు. అలాగే అతనిపై అసభ్య పదజాలం కూడా వాడారు. హార్దిక్ పాండ్యా ఐపీఎల్ సమయంలో అభిమానుల నుండి అవమానాలను ఎదుర్కొంటున్నప్పుడు, అతను తన వ్యక్తిగత జీవితంలో జరుగుతున్న ఇబ్బందులతో సతమతమయ్యాడు. భార్య నటాషా స్టాంకోవిచ్తో హార్దిక్ పాండ్యా సంబంధం తెగదెంపులు చేసుకున్నారు. చివరికి వారిద్దరూ జూలై 2024లో తమ విడిపోవడాన్ని అధికారికంగా ధృవీకరించారు. పెళ్లయిన నాలుగేళ్ల తర్వాత వారిద్దరూ విడాకుల ద్వారా విడిపోయారు. భార్య నుండి విడిపోవడంతో పాటు, కొడుకు నుండి విడిపోయిన బాధను కూడా హార్దిక్ భరించవలసి వచ్చింది. హార్దిక్, నటాషా జంట అగస్త్య పాండ్యకు జన్మనిచ్చారు. అయితే, విడాకుల తర్వాత నటాషా అగస్త్యను పెంచుతోంది.

# స్మృతి మంధాన సెంచరీ వృధా

## భారీ తేడాతో ఓడిన భారత్




## 83 పరుగుల తేడాతో

## 3-0తో ఆస్ట్రేలియా సిరీస్ కైవసం

ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టు, భారత మహిళల క్రికెట్ జట్టు మధ్య జరిగిన చివరిదైన మూడవ వన్డే మ్యాచ్ పెర్త్‌లోని డబ్ల్యూఏసీఏ మైదానంలో మధ్య జరిగింది. మూడో వన్డేలో ఆస్ట్రేలియా జట్టు 83 పరుగుల తేడాతో టీమిండియాను ఓడించింది. దీంతో ఆస్ట్రేలియా 3-0తో సిరీస్ను క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్లో హర్మన్‌ప్రీత్ కౌర్ టీమిండియాకు సారథ్యం వహించింది. ఇకపోతే, మ్యాచ్ లో టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది.
టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన ఆస్ట్రేలియా జట్టు ఆరంభంలో కేవలం 78 పరుగులకే జట్టులోని నలుగురు ముఖ్యమైన బ్యాట్స్‌మెన్ పెవిలియన్కు చేరుకున్నారు. దీని తర్వాత అన్నాబెల్ సదర్లాండ్, యాష్లే గార్డ్‌నర్ కలిసి ఇన్నింగ్స్‌ను భారీ స్కోర్ దిశగా తీసుకవెళ్లారు. దింతో ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 298 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తరవున, అన్నాబెల్ సదర్లాండ్ కేవలం 95 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 110 పరుగులతో సెంచరీ ఇన్నింగ్స్ ఆడింది. అరుంధతి రెడ్డి టీమ్ టీమిండియా తరవున అరుంధతిరెడ్డి అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టింది. అరుంధతిరెడ్డికి కాకుండా దీప్తి శర్మకు ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్లో విజయం సాధించాలంటే టీమిండియా 50 ఓవర్లలో 299 పరుగుల భారీ లక్ష్యం ఛేదించాల్సి వచ్చింది. లక్ష్య ఛేదనలో టీమిండియాకు కేవలం 16 పరుగుల స్కోరు వద్ద మొదటి వికెట్ పడింది.
మూడో వన్డేలో భారత జట్టు మొత్తం 45.1 ఓవర్లలో కేవలం 215 పరుగులకే పరిమితమైంది. టీమిండియా తరవున ఓపెనర్ స్మృతి మంధాన అత్యధికంగా ఇన్నింగ్స్లో 105 పరుగులు చేసింది.
స్మృతి మంధానతో పాటు హర్లీన్ డియోల్ 39 పరుగులు చేసింది. ఇక ఆస్ట్రేలియా తరవున యాష్లే గార్డ్‌నర్ అత్యధికంగా ఐదు వికెట్లు పడగొట్టింది. ఆష్లే గార్డ్‌నర్తో పాటు మెగాన్ షట్, అలనా కింగ్ చెరో రెండు వికెట్లు తీశారు.

## సిరాజ్ గురించి ఆందోళనకు గురయ్యా



అడిలైడ్ టెస్టులో భారత పేసర్ మహ్మద్ సిరాజ్, ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ల మధ్య వాగ్వాదం హైలైట్గా నిలిచింది. సెంచరీ చేసిన హెడ్ను సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం సంబరాలు చేసుకొనే క్రమంలో ఇద్దరి మధ్య సంభాషణ వైరల్గా మారింది. ఆ తర్వాత బయట చేసిన వ్యాఖ్యలూ దానికి ఆజ్యం పోశాయి. సిరాజ్ బ్యాటింగ్ చేసే సమయంలో మాట్లాడుకోవడంతో వాతావారణం చల్లబడింది. కానీ, ఐసీసీ మాత్రం వీరిద్దరి పైనా చర్యలకు ఉపక్రమించింది. సిరాజ్కు ఫైన్తోపాటు ఒక డీమెరిట్ పాయింట్ను జరిమానాగా విధించింది. ఇక హెడ్కు డీమెరిట్ పాయింట్ శిక్షగా పడింది. ఈ అంశంపై ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఐసీసీ కార్యక్రమంలో స్పందించాడు. సిరాజ్ గురించి చాలా ఆందోళనకు గురైనట్లు తెలిపాడు.
అడిలైడ్లో జరిగిన ఘటనను మరోసారి గమనిస్తే.. అదంతా అనుకోకుండా జరిగిందేమో అనిపించింది. ప్రారంభంలో ఎక్కడా దురుద్దేశం కనిపించలేదు. కానీ, ఆ తర్వాత జరిగిన పరిణామాలు వేరే మార్గంలోకి వెళ్లాయి. వివరణ ఇచ్చే క్రమంలో అపార్థం చేసుకోవడంతోనే ఇలా జరిగిందని అనిపించింది. ట్రావిస్ హెడ్ మొదట్లో వెల్ బౌల్డ్ అన్నానని చెప్పాడు. అయితే, అంతకుముందు డీప్ బ్యాక్వర్డ్ స్క్వేర్లో హెడ్ సిక్స్ కొట్టడం సిరాజ్ను బాధపెట్టింది. కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు నేను కూడా ఫాస్ట్ బౌలర్ల స్పందన ఇలానే ఉంటుందని అనుకుంటాం. ఆ తర్వాత బంతికి వికెట్ దక్కడంతో సిరాజ్ సంబరాలు చేసుకున్నాడు. అప్పుడు నేను కామెంటరీ బాక్స్లో ఉన్నా. అతడు ఇచ్చిన సెండాఫ్ను చూశా. అప్పుడు నాకు సిరాజ్ గురించి ఆందోళన మొదలైంది. ఫీల్డ్ అంపైర్లు ఎలా రియాక్ట్ అవుతారనేది నాకు తెలుసు. బ్యాటర్లకు డ్రెస్సింగ్ రూమ్ను చూపిస్తూ సెండాఫ్లు ఇవ్వడం రిఫరీ, అంపైర్లకు నచ్చవు అని పాంటింగ్ వ్యాఖ్యానించాడు.
మాట్లాడుకోవడం బాగుంది తొలి ఇన్నింగ్స్ సందర్భంగా హెడ్ - సిరాజ్‌ల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం అందరూ చూశారు. ఆ తర్వాత ఎవరి వాదనను వారు వెల్లడించారు. అదంతా ముగిసిన తర్వాత.. ఇద్దరూ కలిసి మైదానంలో మాట్లాడుకోవడం అభిమానులను మెప్పించింది. సిరాజ్ బ్యాటింగ్కు వచ్చినప్పుడు హెడ్ షార్ట్ లెగ్ ఫీల్డింగ్ చేస్తున్నాడు. తమ మధ్య ఏం జరిగింది? ఏమని బయటకు వచ్చింది? అనే విషయాలపై స్పష్టతకు వచ్చి ఉండొచ్చు అని పాంటింగ్ తెలిపాడు. హెడ్ ఔటైన తర్వాత సిరాజ్ ప్రవర్తించిన తీరుకు అభిమానుల నుంచి కూడా పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. మైదానంలోని ప్రేక్షకులు సిరాజ్ను హేళన చేస్తూ కామెంట్లు చేశారు. వాటిపైనా ఫీల్డ్ అంపైర్ దృష్టికి సిరాజ్ తీసుకెళ్లాడు.

## దంచికొట్టిన రహానె, పృథ్వీ షా..



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబయి సెమీస్కు చేరింది. క్వార్టర్ ఫైనల్ 4లో విదర్భపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత విదర్భ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని ముంబయి నాలుగు బంతులు మిగిలుండగానే ఛేదించింది. ఓపెనర్లు పృథ్వీ షా (49; 26 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సు), రహానె (84; 45 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సు) దంచికొట్టి ముంబయికి శుభారంభం అందించారు. ఆరంభం నుంచే వీరిద్దరూ దూకుడుగా ఆడారు. పృథ్వీ షా త్రుటిలో అర్ధ శతకం మిస్ చేసుకోగా.. రహానె 27 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. చివర్లో సూర్యన్ష్ షెడ్గే (36★; 12 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సు) మెరుపు ఇన్నింగ్స్ అలరించాడు. శివమ్ దూబె (37★; 22 బంతుల్లో) దూకుడుగా ఆడాడు. మొదట విదర్భ బ్యాటర్లలో అథర్వ తైడే (66; 41 బంతుల్లో), అపూర్వ్ వాంఖడే (51; 33 బంతుల్లో), శుభమ్ దూబే (43; 19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సు) చెలరేగారు.
**బరోడా, ముంబయి :** క్వార్టర్ ఫైనల్ 1లో బెంగాల్పై బరోడా 41 పరుగుల తేడాతో గెలుపొందింది. బరోడా 173 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. బెంగాల్ 18 ఓవర్లలో 131 రన్స్కు ఆలౌటైంది.తొలి సెమీస్లో బరోడా, ముంబయి తలపడతాయి. క్వార్టర్ ఫైనల్ 3లో సౌరాష్ట్రపై మధ్యప్రదేశ్ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత సౌరాష్ట్ర 20 ఓవర్లలో 173/7 స్కోరు చేయగా.. మధ్యప్రదేశ్ ఈ లక్ష్యాన్ని 19.2 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ మధ్య జరుగుతున్న క్వార్టర్ ఫైనల్లో విజేతగా నిలిచిన జట్టు.. సెమీ ఫైనల్ 2లో మధ్యప్రదేశ్తో తలపడుతుంది.

# టోర్నీ జరగడం కష్టమే : పాక్




: 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నేడు (డిసెంబర్ 11) తుది నిర్ణయం వెలువడే ఛాన్స్ ఉంది. పాకిస్థాన్ కూడా హైబ్రిడ్ మోడల్కు అంగీకరిస్తుందని అందరూ అనుకుంటున్నారు. అయితే, భవిష్యత్తులో తమ మ్యాచ్లనూ ఇదే మోడల్ను అనుసరించాలని ఇప్పటికే పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై ఐసీసీ నుంచి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు లిఖితపూర్వకమైన హామీని కోరింది. భారత్ ఆతిథ్యం ఇచ్చే టోర్నమెంట్లో తాము మ్యాచ్ ఆడే వేదికలను తటస్థ వేదికలో ఏర్పాటు చేయాలనేది పీసీబీ కండిషన్ పెట్టింది. దీనిపై ఇవాళ జరగనున్న భేటీలో చర్చించి నిర్ణయం తీసుకొనే ఛాన్స్ ఉందని క్రికెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.
అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్ రిలీజ్ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఆశగా ఎదురు చూస్తున్నారు. ఐసీసీ సమావేశం మాత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. నేటి సమావేశంలో షెడ్యూల్ ఖరారు చేస్తారని క్రికెట్ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ హాట్ కామెంట్స్ చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ జరిగే అవకాశం కనిపించడం లేదన్నారు. వచ్చే సంవత్సరం పాక్ ఆతిథ్యంలో ఈ టోర్నమెంట్ జరగాల్సి ఉండగా.. బీసీసీఐ, పీసీబీ మధ్య సయోధ్య కుదరటం లేదన్నారు.
కాగా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరిగే ఛాన్స్ కనిపించడం లేదని పాక్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ పేర్కొన్నారు. నేను కూడా అసలు ఈ టోర్నీ జరగకూడదని కోరుకుంటున్నాను.. ఐసీసీ తిరస్కరించేకంటే ముందే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వద్దని చెప్పాలని సూచించారు. పీసీబీ, ఏసీబీ, ఐసీసీ ఏదైనా సరే బీసీసీఐతో పోరాడలేవని ఆయన చెప్పుకొచ్చారు. ఎందుకంటే భారత్ బాయ్కాట్ చేస్తుందేమోననే భయం వారిని వెంటాడుతోంది అన్నారు. ఇప్పుడు మనం ఏం చేయాలి? మన స్టాండ్ ఎలా ఉండాలి? అని క్వశ్చన్ చేశాడు. ఐసీసీ లేదా ఏసీబీ కలిసి వస్తాయా? లేదా అనేది మనం (పాకిస్థాన్) ఆలోచించుకోవాలని మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ వ్యాఖ్యానించాడు.



## షమీ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లడం లేదా..?

బోర్డర్ గావస్కర్ ట్రోఫీని ఘన విజయంతో ప్రారంభించిన టీమ్ఇండియా.. పింక్ బాల్ టెస్టులో చతికిలపడింది. దీంతో బ్యాటింగ్ విభాగంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు టీమ్ఇండియా బౌలింగ్ దాడి బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో జట్టులోకి స్టార్ పేసర్ మహమ్మద్ షమీ పునరాగమనంపై నిరీక్షణ కొనసాగుతోంది. చివరి రెండు టెస్టులకైనా అతడు అందుబాటులోకి వస్తాడని వార్తలు వచ్చాయి. అయితే.. అతడు పూర్తి స్థాయి టెస్టు మ్యాచ్ ఫిట్నెస్ సాధించలేదని తాజా సమాచారం. దీంతో అతడు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లకపోవచ్చని తెలుస్తోంది. ఇది భారత్కు ఆందోళన కలిగించే వార్తే. మరోవైపు ఇదే విషయంపై కెప్టెన్ రోహిత్ శర్మ కూడా స్పందించాడు. అతడు మోకాలి వాపుతో ఇబ్బంది పడుతున్నాడని పింక్ బాల్ టెస్టు అనంతరం వెల్లడించాడు. ఈ నేపథ్యంలో షమీ తాజాగా ఫిట్నెస్ టెస్టుకు వెళ్లాడని.. ఐదు రోజుల టెస్టులు ఆడేందుకు ఇంకా అతడు సిద్ధంగా లేడని సమాచారం. బెంగాల్ టీ20 జట్టు కోసం నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసినప్పుడు కూడా మోకాలి వాపు సమస్యలను అతడు ఎదుర్కొన్న నేపథ్యంలో.. టెస్టుల్లో సుదీర్ఘ స్పెల్స్ వేసేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడా..? అని బీసీసీఐ ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. దీంతో అతడు ఆసీస్ పర్యటనకు దూరం కానున్నాడని ఓ మీడియాలో వార్తలు వచ్చాయి.
మరోవైపు సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ( 2024) క్వార్టర్ఫైనల్ పోరాటాలకు రంగం సిద్ధమైంది. అద్వితీయమైన ఆటతీరుతో బెంగాల్ను నాకౌట్కు చేర్చిన షమీ క్వార్టర్స్ ప్రదర్శనపైనా, అతడి ఫిట్నెస్, మోకాలి సమస్యలపైనా సెలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టిసారించారు.
షమీ ఫిట్నెస్పై రోహిత్ ఇటీవల స్పందిస్తూ.. మేం షమీ విషయంలో వంద శాతం కంటే ఎక్కువ కచ్చితత్వంతో ఉండాలనుకుంటున్నాం. ఎందుకంటే అతడు చాలా కాలం ఆటకు దూరంగా ఉన్నాడు. అతడిపై ఒత్తిడి తీసుకురావాలనుకోవడం లేదు. అతడి పరిస్థితిని నిపుణులు పర్యవేక్షిస్తున్నారు. దాని ఆధారంగానే నిర్ణయం తీసుకుంటాం. అయితే.. అతడి కోసం జట్టు తలుపులు తెరిచే ఉంటాయి. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్ సందర్భంగా అతడి మోకాలు మళ్లీ వాచింది. టెస్టు మ్యాచ్లకు అతడి సంసిద్ధతను అది దెబ్బతీస్తోంది అని పేర్కొన్నాడు.

## హ్యాకథాన్ విజేతలకు

## రూ.6 లక్షల బహుమతులు




విశాఖపట్నం, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ : స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహించేందుకోసం ఆ-హబ్, ఈపీడీసీఎల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 'హాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమంలో పాల్గొని సృజనాత్మక ఆవిష్కరణలను అందించిన ఏడు బృందాలకు 6లక్షల విలువ గల బహుమతులు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి అందించారు. ఆంధ్రా యూనివర్సిటీ వేదికగా జరిగిన 13వ ఎడిషన్ హాక్ ఏపీ హ్యాకథాన్ కార్యక్రమంలో స్టార్ట్ అప్ సంస్థలతో పాటు విద్యార్థులు, నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సహా 72 బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని సమస్యలకు పరిష్కారాలను ప్రదర్శించారు. హ్యాకథాన్ ద్వారా వచ్చిన పరిష్కారాలను అమలుచేయడం ద్వారా సంస్థ సుమారు 2 కోట్ల రూపాయలను ఆదా చేయగలుగుతుంది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వీరు అందించిన పరిష్కారాల ద్వారా సంస్థ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ముఖ్యంగా విద్యుత్ ఘాతాలను నిరోధించేందుకు, ఫీడర్ మీటర్ల కమ్యూనికేషన్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, ముందస్తుగా నిర్వహణ వైఫల్యాలను గుర్తించడం ద్వారా నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరుచుట కోసం, బిల్లింగ్ ప్రక్రియను సులభతరం చేసేందుకు, నిరంతరాయ విద్యుత్ అందించేందుకు దోహదపడతాయన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీఎంఆర్డీఏ కమీషనర్ కె.విశ్వనాథన్ మాట్లాడుతూ విద్య, పారిశ్రామిక రంగాలను అనుసంధానించే దిశగా జరిపే ఇటువంటి హ్యాకథాన్ల నిర్వహణ ఎంతో అవసరమని తెలిపారు. తమ సంస్థ లోని సమస్యల పరిష్కారం కోసం ఇటువంటి హ్యాకథాన్ ను నిర్వహించేందుకు ఆ-హబ్ వారిని స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు వి.విజయలలిత, బి.రామచంద్ర ప్రసాద్, సీజీఎం డి.సుమన్ కళ్యాణి, ఆ-హబ్ (ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్) సీఈఓ రవి ఈశ్వరవు, తదితరులు పాల్గొన్నారు.

# అఖండ 2 రెగ్యులర్ షూట్ స్టార్ట్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట,14 రీల్స్ ప్లస్, ఎమ్ తేజస్విని నందమూరి ప్రెజెంట్స్ 4 'అఖండ 2: తాండవం' బ్రెత్ టేకింగ్ ఫైట్ సీక్వెన్స్ తో రెగ్యులర్ షూట్ ప్రారంభం- 25-09-25న దసరాకి థియేట్రికల్ రిలీజ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఇది వారి మునుపటి స్మాష్ హిట్ 'అఖండ' కు ఇది సీక్వెల్, మరింత హై -ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాను ప్రామిస్ చేస్తోంది. ఎం తేజస్విని నందమూరి సమర్పణలో ప్రతిష్టాత్మక 14 రీల్స్ ప్లస్ బ్యానర్పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఘనంగా లాంచ్ అయిన మూవీ, బాలకృష్ణ డే వన్ జాయిన్ కావడంతో 'అఖండ 2' రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభమైంది. బోయపాటి తనదైన స్టయిల్ లో బ్రెత్ టేకింగ్ ఫైట్ సీక్వెన్స్ తో షూటింగ్ను ప్రారంభించారు. ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ ఈ ఫైట్ సీక్వెన్స్ ని సూపర్ వైజ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ లాంఛింగ్ ఈవెంట్ నుంచి గ్రిప్పింగ్ మూమెంట్ను ప్రజెంట్ చేస్తూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఈ నేల అసురుడిది కాదు రా... ఈశ్వరుడిది... పరమేశ్వరుడిది... కాదని తాకితే జరిగేది తాండవం... అఖండ తాండవం. .. అంటూ పవర్ ఫుల్ డైలాగ్ని చెప్పారు బాలకృష్ణ. థమన్ కంపోజ్ చేసిన బ్యాక్‌రౌండ్ స్కోర్ ద్వారా సీన్ ఇంటన్సిటీ మరింత పెంచింది, మ్యూజిక్ ఎడిషినల్ ఎనర్జీ, ఎక్సయిట్మెంట్ ని యాడ్ చేసింది. దసరాకి సెప్టెంబర్ 25, 2025న సినిమా విడుదలవుతుందని వీడియో ద్వారా రివిల్ చేశారు. ఈ చిత్రంలో స్టార్ తారాగణం ఉంది, మిగతా నటీనటులను త్వరలో రివిల్ చేయనున్నారు. ఈ సీక్వెల్పై భారీ అంచనాలు వున్నాయి. అంచనాలకు తగ్గట్టుగానే డైరెక్టర్ బోయపాటి శ్రీను అఖండ 2 ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్‌తో సహా అత్యున్నత సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. బాలకృష్ణ, బోయపాటి శ్రీను ఇద్దరికీ మేడిన్ పాన్ ఇండియా మూవీ'అఖండ 2 'ఇండియా అంతటా విడుదల కానుంది.

# ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఫంకీ



వైవిధ్యమైన కథలు, పాత్రలతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంటున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్, తన తదుపరి చిత్రం కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు అనుదీప్ కె.వి తో చేతులు కలిపారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫంకీ' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. హైదరాబాద్లో నటీనటులు మరియు సాంకేతిక బృందం సమక్షంలో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. దర్శకుడు నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా, దర్శకుడు కళ్యాణ్ శంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాత ఎస్. నాగవంశీ స్క్రిప్ట్ను చిత్రబృందానికి అందజేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ ఆకట్టుకుంటోంది. ప్రేమ గుర్తులతో, చూడగానే అందరి దృష్టిని ఆకర్షించేలా ఫంకీ టైటిల్ ను డిజైన్ చేసిన తీరు బాగుంది. ఆ టైటిల్ డిజైన్తో పాటు, పోస్టర్ మీద రాసి ఉన్న 'ఫ్యామిలీ ఎంటర్టైనర్' అనే పదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫంకీ సినిమా ప్రేమ, వినోదంతో కూడిన ఓ మంచి కుటుంబ కథా చిత్రమనే భావన పోస్టర్ చూస్తే కలుగుతోంది. విశ్వక్ సేన్, అనుదీప్ కలయికపై ఉండే అంచనాలకు తగ్గట్టుగా, ఫంకీ చిత్రం పూర్తిస్థాయిలో ప్రేక్షకులను మెప్పించేలా ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు. వినోదాన్ని పంచడంలో దర్శకుడు అనుదీప్ ది విభిన్న శైలి.

# దూసుకుపోతున్న డుగ్గు డుగ్గు బుల్లెట్ బండి



తెలుగు ప్రేక్షకులకు జయతి పేరును ప్రత్యేకంగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఒకప్పుడు జెమినీ మ్యూజిక్ లో వెన్నెల అనే షో ద్వారా వీడియో జాకీగా అలరించిన జయతికి అప్పట్లో చాలా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. విపరీతమైన ఫాలోయింగ్ ఉండటం మాత్రమే కాదు, ఆంధ్ర మాధురి దీక్షిత్ లా ఉంది అంటూ ఆమె అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ ఉండేవారు. ఇక వీడియో జాకీగా పనిచేసిన తర్వాత ఆ అమ్మడు సినిమాల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అది కూడా నిర్మాతగా. తన సొంత నిర్మాణ సంస్థలో, లచ్చి అనే హారర్ కామెడీ జానర్ సినిమాను నిర్మిస్తూ అదే సినిమాలో హీరోయిన్గా కూడా నటించింది. ఆ అనంతరం కాస్త గ్యాప్ తీసుకున్న ఆమె ఇప్పుడు ఆల్బమ్ సాంగ్స్ చేస్తూ నటనకు మళ్లీ దగ్గరవుతోంది. తాజాగా డుగ్గు డుగ్గు బుల్లెట్ బండి అనే ఒక ఆల్బమ్ సాంగ్ తో ఆమె ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్టు అందుకుంది. నివృఎతి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ లో రిలీజ్ అయిన ఈ సాంగ్ ట్రెండింగ్ లో ఉంది. తాజాగా రిలీజ్ అయిన ఈ పాట ఏకంగా 2 మిలియన్ వ్యూస్ దక్కించుకోవడం గమనార్హం. పెళ్లి నేపథ్యంలో సాగే ఈ ఫోక్ సాంగ్ లో జయతి తనదైన శైలిలో ఆకట్టుకుంది.

# వెయ్యికోట్లు రాబట్టిన సినిమాలివే



భారత సినిమా చరిత్రలో 1000 కోట్ల గ్రాస్ మార్కును అధిగమించడం అనేది ఇప్పుడు ప్రతీ పాన్ ఇండియా మేకర్స్ కు మొదటి టార్గెట్. ఇక టాలీవుడ్ సినిమాలకు ఇది సాధ్యం అవుతుందని ఎవరు ఊహించలేదు. కొన్నేళ్ల క్రితం వరకు బాలీవుడ్ సినిమాలే బాక్సాఫీస్ ను ఏలాయి. ఇక బాహుబలి నుంచి సౌత్ సినిమాలు ఆ టార్గెట్ ను అందుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇక బాహుబలి 2 అనంతరం ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 వంటి సినిమాలు ఈ మార్కును అధిగమించడమే కాదు, కొత్త రికార్డులను సృష్టించాయి. అయితే ఇప్పుడు ఆ రికార్డులను కొత్త దశకు తీసుకెళ్లిన చిత్రం పుష్ప 2: ది రూల్. అల్లు అర్జున్,




రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే 1000 కోట్ల గ్రాస్ మార్కును చేరి అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఇండియన్ ఫిల్మ్గా నిలిచింది. పుష్ప 2: ది రూల్ సునామీని ఇండియన్ బాక్సాఫీస్తో పాటు అంతర్జాతీయ బాక్సాఫీస్ కూడా ఎదుర్కొంటోంది. కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 1000 కోట్ల గ్రాస్ను రాబట్టి ఇండియన్ సినిమాల్లోనే అత్యంత వేగంగా ఈ క్లబ్ లో చేరిన చిత్రంగా రికార్డు సృష్టించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద బ్లాక్బస్టర్గా నిలిచింది. ఇక పాత రికార్డులను సైతం తుడిచిపెట్టింది. అంతకుముందు ఈ ఘనత బాహుబలి 2కి దక్కింది. బాహుబలి 2 సినిమా 10 రోజుల్లో 1000 కోట్ల మార్కును దాటింది. ఆ తర్వాత ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 సినిమాలు ఈ ఘనతను 16 రోజుల్లో అందుకున్నాయి. కాగా, షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ 18 రోజుల్లో 1000 కోట్ల గ్రాస్ మార్కును చేరింది. ఆ తర్వాత పఠాన్ సినిమా 27 రోజుల్లో ఈ ఘనత సాధించి, అదే ఏడాది బాలీవుడ్ను రిప్రజెంట్ చేసింది. కానీ



పుష్ప 2 ఈ లెక్కలన్నింటినీ కొత్త ఎత్తుకు చేర్చింది. పుష్ప 2 కోసం ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ రికార్డులను బ్రేక్ చేసే స్థాయిలో ఉంది. సుకుమార్ తన డైరెక్షన్తో ఈ సినిమాను పాన్-ఇండియా హిట్గా మార్చాడు. ముఖ్యంగా మాస్ మరియు క్లాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ దగ్గర సునామీ సృష్టిస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ నటన, మ్యూజిక్, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఈ చిత్రానికి పుష్ప 1 క్రేజ్ ఎంతగానో హెల్ప్ అయ్యింది. దీంతో హిందీలో బాక్సాఫీస్ లెక్కలు జెట్ స్పెస్ లో దూసుకుపోతున్నాయి.



ఇకపై 1000 కోట్ల క్లబ్లో చేరే సినిమాల సంఖ్య పెరుగుతుండడం చూస్తుంటే, టాలీవుడ్ సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయిలో ఎదుగుతున్నట్లు స్పష్టమవుతోంది. పుష్ప 2 సాధించిన రికార్డు ఇతర దర్శకులకు, నటులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అల్లు అర్జున్, రష్మిక మందన్న ఈ సినిమా ద్వారా తమ కెరీర్లో మరో బిగ్గెస్ట్ రికార్డ్ అందుకున్నారు. మొత్తానికి, పుష్ప 2 తన శక్తిని ప్రపంచానికి చాటింది. 1000 కోట్ల క్లబ్ను అత్యంత వేగంగా చేరిన ఈ చిత్రం, ఇండియన్ సినిమాకు గర్వకారణంగా నిలిచింది. మరి టోటల్ గా ఈ నెంబర్ ఇంకా ఎంతవరకు వెళుతుందో చూడాలి.



# బచ్చలమల్లి

## వెరీ మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేశా



హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'బచ్చల మల్లి'. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అమృత అయ్యర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి ప్రాజెక్ట్ లోకి ఎలా వచ్చారు ?**

-హనుమాన్ షూట్ చేస్తున్నప్పుడు ఈ కథ విన్నాను. స్క్రిప్ట్, క్యారెక్టర్ చాలా నచ్చింది. ఇందులో క్యారెక్టర్ కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?**

-80లో బ్యాక్ డ్రాప్ లో జరిగే కథ ఇది. టౌన్ అమ్మాయి అయినప్పటికీ సిటీ కల్చర్ వున్న క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను చాలా సెన్సిటివ్, వెరీ ఎమోషనల్ క్యారెక్టర్. ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇచ్చే అమ్మాయి. ఇందులో నాకు, నరేష్ గారి మధ్య మంచి ఎమోషనల్ సీన్స్ వున్నాయి. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా ఉంటుంది.

**నరేష్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

-నరేష్ గారు అద్భుతమైన యాక్టర్. ఎలాంటి ఎమోషన్నైనా పండించగలరు. ఆన్ స్క్రీన్ అగ్రెసివ్ క్యారెక్టర్ వుంటుంది. కానీ ఆఫ్ స్క్రీన్ ఆయన చాలా సాఫ్ట్ పర్సన్. చాలా ఫ్రెండ్లీ. ఆయనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్.

**హనుమాన్ తర్వాత మీ కథ ఎంపిక ఎలాంటి మార్పు వచ్చింది ?**

-మొదటి నుంచి మీనింగ్ ఫుల్ క్యారెక్టర్స్ చేయాలనేదే నా ఆలోచన. బచ్చలమల్లి లో కూడా చాలా మంచి పాత్ర. చాలా మంచి ఎమోషన్స్, కంటెంట్ వున్న సినిమా ఇది. తప్పకుండా మంచి హిట్ అవుతుంది.

**డైరెక్టర్ సుబ్బు గారి గురించి ?**

సుబ్బు చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. చాలా ఫోకస్ గా వుంటారు. ఎమోషన్స్ ని చాలా అద్భుతంగా తీశారు. బచ్చల మల్లి ఎమోషనల్ డ్రామా. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది.

# మొదలైన దండోరా




నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో..బ్లాక్బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్టైన్మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మరో సినిమాకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణ సంస్థలో దండోరా సినిమా రూపొందనుంది. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఈ మూవీ ఫిల్మ్ నగర్లోని రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలను లాంఛనంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి పలువురు సెలబ్రిటీలు హాజరై చిత్ర యూనిట్ను అభినందించారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా.. బేబీ నిర్మాత ఎస్ కే ఎన్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. యంగ్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ గౌరవ దర్శకత్వం వహించారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో దండోరా సినిమాను రూపొందించనున్నారు. మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమా తెరకెక్కనుంది. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, రాహుల్ రామకృష్ణ, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రలతో మెప్పించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఉపేంద్ర యుఐ సెన్సార్ పూర్తి



సూపర్ స్టార్ ఉపేంద్ర దిమూవీ సెన్సార్ పూర్తి- యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చిన సెన్సార్ బోర్డ్- గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా తెలుగులో విడుదల-డిసెంబర్ 20న గ్రాండ్ రిలీజ్

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్ ' ది మూవీ' చిత్రంతో రాబోతున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. రీసెంట్ గా రిలీజ్ చేసిన వార్నర్ వీడియో ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. తాజాగా దిమూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. ఉపేంద్ర మిషన్ గన్ తో డైనమిక్ గా నిలుచున్న సెన్సార్ సర్టిఫికేట్ పోస్టర్ అదిరిపోయింది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. చాలా గ్యాప్ తర్వాత ఉపేంద్ర దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి. లహరి ఫిల్మ్స్, వీనస్ ఎంటర్టైనర్స్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మించారు. విజువల్ గా, టెక్నికల్ గా సినిమా అత్యున్నతంగా వుండబోతోంది. ఇప్పటివరకూ రిలీజ్ చేసిన ప్రతి ప్రమోషనల్ మెటిరియల్ సినిమాపై అంచనాలని పెంచింది. ట్రోల్, చీప్ సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ అయ్యాయి. రీసెంట్‌గా రిలీజైన వార్నర్ వీడియో నేషనల్ వైడ్ వైరల్ అయ్యింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.